# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు


**విశాఖ డెయిరీలో అవినీతిపై విచారణకు సభాసంఘం**

- చైర్మన్‌గా జ్యోతుల నెహ్రూ
- నివేదికకు రెండు నెలల గడువు

5



## థాంక్యూ సీఎం!

- స్పోర్ట్స్ పాలసీపై చంద్రబాబుకి వినూత్న కృతజ్ఞతలు
- 2కి.మీ మేర దారి పొడవునా క్రీడాహారం..
- ప్లకార్డులు, నినాదాలతో సీఎంపై ప్రశంసల జల్లు
- కార్యక్రమానికి సారథ్యం వహించిన శాప్ చైర్మన్ అనిమిని

3

# రెవిన్యూ.. సమూల ప్రక్షాళన

- ఐదేళ్లలో భ్రష్టుపట్టిన వ్యవస్థను గాడిన పెట్టాలి
- అందుబాటులోకి ఆన్‌లైన్ రెవిన్యూ సర్వీసులు
- సర్టిఫికెట్ల కోసం కాళ్లరిగేలా తిరిగే పరిస్థితి తేవొద్దు
- రెవెన్యూ అర్జీల పరిష్కారంపై థర్డ్ పార్టీతో ఆడిట్
- రికార్డులు మార్చి భూములు కొట్టేసిన వాళ్లపై చర్యలు
- తప్పుడు అధికారులనూ వదిలి పెట్టొద్దు
- రీసర్వే సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు
- ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లపై లోతైన విచారణ
- రెవిన్యూ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు



2

## 12న ప్రజలముందుకి..!

- విజన్ -2047 ఫైనల్ డ్రాఫ్ట్‌పై కొనసాగుతున్న కసరత్తు
- వివిధ అంశాలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- డాక్యుమెంట్ ఆవిష్కరణకు రంగం సిద్ధం చేస్తున్న అధికార్లు

2



## పాఠశాల విద్యావ్యవస్థకే అతిపెద్ద పండుగ

4

- 7న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మెగా సమావేశం
- రాజకీయాలకు అతీతంగా విజయవంతం చేయాలి
- ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వవిద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలకు ఇదే ఆహ్వానం
- విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బహిరంగ లేఖ



## జగన్‌కు 'ఆంధ్ర భ్రష్ట రత్న' అవార్డు ఇవ్వొచ్చు

- పిట్టలదొర, బెయిల్ పక్షి.. పురస్కారాలకూ అర్హుడే
- మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా

4

## రేషన్ మాఫియా గుప్పిట్లో కాకినాడ పోర్టు

- బియ్యం స్మగ్లర్ల వెనుక బలమైన నెట్‌వర్క్
- ఎవరినీ వదిలేది లేదు
- డిప్యూటీ సీఎం పవన్ హెచ్చరిక
- సముద్రంలో సీజ్ చేసిన ఓడలోని బియ్యం పరిశీలన
- అధికారుల నిర్లిప్తతపై ఆగ్రహం

8



## అడ్డంగా దొరికిపోయి ఇప్పుడు బుకాయింపా..

- సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో ముమ్మాటికీ అవినీతి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి ధ్వజం

5

## అమరావతిలో ఈఎస్ఐ హాస్పిటల్, మెడికల్ కాలేజీ

- 20 ఎకరాల కేటాయింపునకు కేబినెట్ సబ్ కమిటీ ఆమోదం
- గతంలో భూములు తీసుకున్న మరికొన్ని సంస్థలకూ ఓకే
- డిసెంబర్ చివరికి సంస్థలకు భూ కేటాయింపులు పూర్తి
- జనవరి మొదటి వారం నుంచి రాజధాని నిర్మాణ పనులు
- మంత్రి నారాయణ వెల్లడి



5

## పోలవరం ఎత్తులో రాజీ ప్రసక్తేలేదు

4

- 45.72 మీ. ఎత్తులోనే నిర్మించి తీరుతాం
- మంత్రి నిమ్మల ఉద్ఘాటన
- 41.15 మీ.ఎత్తు ప్రతిపాదన జగన్ ప్రభుత్వానిదే
- వాస్తవాలు దాచి సాక్షి పత్రికలో విష ప్రచారం
- ఆర్టీఐ ప్రశ్నకు పీపీఏ సమాధానం వైసీపీకి చెంపపెట్టు
- నదుల అనుసంధానం సీఎం చంద్రబాబు ధ్యేయం
- గోదావరి జలాలను ఉత్తరాంధ్ర, రాయల సీమకు అందిస్తాం



## డ్రగ్స్, గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీ

- ఈగల్ చీఫ్ రవికృష్ణ స్పష్టీకరణ
- ఎన్డీపీఎస్ చట్టం చాలా కఠినం
- ఇరుక్కుంటే 20 ఏళ్ల వరకూ జైలు
- కేసులు నమోదైతే విద్యార్థుల జీవితం నాశనమే

9

## పారిశ్రామిక హబ్‌గా రాష్ట్రం

- విజన్ -2047తో రాష్ట్రాభివృద్ధికి ప్రణాళికలు
- బిజినెస్ ఎక్స్‌పో ప్రారంభ కార్యక్రమంలో మంత్రి కొల్లు

9

## గిరిజన ప్రాంతాల్లో రహదారులకు ప్రాధాన్యం

6

- దోలీ కష్టాలను తొలగిస్తాం
- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

## ఏరోస్పేస్ రంగంలో పెట్టుబడులకు జేకే గ్రూప్ సుముఖత

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

8

చొరవతో ముందు కొచ్చిన సంస్థ

# రెవిన్యూ.. సమూల ప్రక్షాళన

- ఐదేళ్లలో భ్రష్టుపట్టిన వ్యవస్థను గాడిన పెట్టాలి
- అందుబాటులోకి ఆన్‌లైన్ రెవిన్యూ సర్వీసులు
- సర్టిఫికెట్ల కోసం కళ్లరిగేలా తిరగే పరిస్థితి తేవొద్దు
- రెవెన్యూ అర్జీల పరిష్కారంపై థర్డ్ పార్టీతో ఆడిట్
- రికార్డులు మార్చి భూములు కొట్టేసిన వాళ్లపై చర్యలు
- తప్పుడు అధికారులనూ వదిలి పెట్టొద్దు
- రీసర్వే సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు
- ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లపై లోతైన విచారణ
- రెవిన్యూ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు



అమరావతి (చైతన్య రథం):- రాష్ట్రంలో రెవెన్యూ సేవలు సులభతరం కావాలని.. ఆన్లైన్‌లో అన్ని సర్వీసులు అందుబాటులోకి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. టెక్నాలజీ కాలంలో కూడా సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నారు. బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్‌కం సర్టిఫికెట్ వంటి సర్వీసుల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అవసరం లేకుండా ఆన్‌లైన్‌లో సేవలు పొందేలా చేయాలన్నారు. రెవెన్యూ శాఖను శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్షించారు. సమీక్షకు మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రెవెన్యూ శాఖకు సంబంధించి ప్రజల నుంచి వస్తున్న వినతులు, వాటి పరిష్కారం తీరును సీఎం సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలపై అన్ని శాఖలకు సంబంధించి 1,74,720 అర్జీలు రాగా.. అందులో 67,928 అర్జీలు కేవలం రెవెన్యూ విభాగంనుంచే వచ్చాయి. మొత్తం అర్జీలలో 1,32,572 పరిష్కరించగా... ఇందులో 49,784 రెవెన్యూ సమస్యలకు సంబంధించి ఉన్నట్లు అధికారులు తెలిపారు. రెవెన్యూ రికార్డులు, భూకబ్జాలు, అసైన్మెంట్ భూములువంటి సమస్యలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులు వివరించారు. ప్రజలనుంచి వచ్చే వినతులపై సత్వర చర్యలు తీసుకుని పూర్తిస్థాయి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. తమ వినతులు, సమస్యలపై ప్రజలను అక్కడికి, ఇక్కడికి తిప్పే పరిస్థితి ఇకపైవుంటే సహించేది లేదని సీఎం హెచ్చరించారు. ఒక దరఖాస్తు వస్తే దాన్ని పూర్తిస్థాయిలో పరిష్కరించాల్సిన అవసరం ఉందని... మొక్కుబడి తంతు కుదరదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా ఎప్పుడూ లేనంతగా రెవెన్యూ పరిధిలో పెద్దమొత్తంలో సమస్యలు తలెత్తాయని... వీటి పరిష్కారం కోసం ప్రజలు కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని సీఎం అన్నారు. ప్రజలు సులభంగా రెవెన్యూ సేవలు పొందేందుకు అవసరమైన ప్రక్షాళన చేపట్టాలని సూచించారు.

ఏతరహా ఫిర్యాదును ఎలా పరిష్కరిస్తున్నారు, ఎంత సమయం తీసుకుంటున్నారు, ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తమవుతుందా లేదా అనే అంశాలపై థర్డ్ పార్టీ ద్వారా ఆడిట్ చెయ్యాలని సీఎం అన్నారు. గత ఐదేళ్లలో జరిగిన భూకబ్జాలు, తప్పుడు లావాదేవీలు, వివాదాలపై శాఖాపరంగా తీసుకుంటున్న చర్యలను, నివేదికలను అధికారులు వివరించారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో 13,59,805 ఎకరాలను ఫ్రీహోల్డ్ చేశారని... వీటిలో 4,21,433 ఎకరాలు నిబంధనలకు విరుద్ధంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు గుర్తించామని అధికారులు తెలిపారు. మొత్తం ఫ్రీహోల్డ్ భూముల్లో 25,284 ఎకరాలు రిజిస్ట్రేషన్ అవ్వగా... అందులో 7,827 ఎకరాల భూముల రిజిస్ట్రేషన్‌లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని గుర్తించినట్టు అధికారులు తెలిపారు. ఈ 7,827 ఎకరాలకు సంబంధించి జరిగిన అవకతవకల్లో రెవెన్యూ అధికారుల, సిబ్బంది సహా ఎవరి పాత్ర ఉంది? కారకులు ఎవరు? తెరవెనుక ఉన్నవాళ్లు, బినామీలు, రాజకీయ నేతల ప్రమేయాన్ని కూడా తేల్చాలని సీఎం ఆదేశించారు. ఫ్రీహోల్డ్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్‌లు జరిగిన మొదటి 10 మండలాలపై అధికారులు సీఎంకు వివరించారు. పెనుకొండ, నందలూరు, వెదురుకుప్పం, ధర్మవరం, వీరబల్లి, సోమందేపల్లి, ఏర్పేడు, దోర్నాల, రొద్ద, రామాపురం మండలాల్లో పెద్దమొత్తంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు అధికారులు తెలిపారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి... కారకులపై చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అదేవిధంగా 4,21,433 ఎకారాల ఫ్రీహోల్డ్ భూమల్లో జరిగిన నిబంధన ఉల్లంఘనలను కూడా తేల్చాలని సీఎం అధికారులకు సూచించారు.

### రీసర్వే సమస్యల సత్వర పరిష్కారం

మొత్తం 16,816 గ్రామాలకుగాను 6,698 గ్రామాల్లో 85 లక్షల ఎకరాలల్లో రీసర్వే పూర్తైంది. అయితే రీ సర్వేలో తప్పులపై ప్రజల నుంచి 2,79,148 ఫిర్యాదులు వచ్చాయి. వీటిని పరిష్కరించడంతో పాటు... ఇప్పటికే రీ సర్వే జరుగుతున్న గ్రామాలతో పాటు.. రీ సర్వే మొదలవ్వని గ్రామాల్లో కూడా పారదర్శకంగా, సమస్యలు తలెత్తకుండా సర్వే పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. అనంతరం రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం 77,98,516 సరిహద్దు రాళ్లనాటి సీఎం బొమ్మలతో ముద్రించింది. కూటమి ప్రభుత్వం వీటిని తొలగించి సరిహద్దు రాళ్లు ఇస్తామన్న మాట మేరకు... ఆ రాళ్లపై బొమ్మల తొలగింపు జరుగుతోంది. దీనిలో భాగంగా ఇప్పటి వరకు 4,40,651 రాళ్లపై బొమ్మలు తొలగించారు. ఒక్కో రాయిపై బొమ్మ తొలగించేందుకు రూ.15 ఖర్చవుతుంది. మొత్తం అన్ని రాళ్లపై గత పాలకుల బొమ్మలు తొలగించేందుకు రూ.12 కోట్లు ఖర్చవుతుందని... జనవరి నాటికి పనులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రికి వివరించారు.

చివరిగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రెవెన్యూ శాఖ సమూల ప్రక్షాళన జరగాలని, కఠిన నిర్ణయాలతో ప్రజల ఇబ్బందులు తగ్గించాలన్నారు. భూములు బలవంతంగా లాక్కునేందుకు 22ఎలో పెడతామని బెదిరించి చేసిన కబ్జాలు అనేకం ఉన్నాయని వీటిపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో పిడి యాక్ట్, యాంటీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌లను సమర్థవంతంగా ఉపయోగించి భూమాఫియాకు అడ్డుకట్ట వేయాలన్నారు. సామాన్య ప్రజలను, పేదలను, బలహీనులను బెదిరించి భూకబ్జాలు చేసేవాళ్లు... హంతకులతో సమానమని, ఇలాంటి వారిపట్ల కఠినంగా ఉండాలని సీఎం ఆదేశించారు. కొందరు అధికారులు, సిబ్బంది రికార్డులు మార్చి చేసిన అవినీతి కారణంగా ఎంతో విలువైన భూములు కోల్పోయి ప్రజలు రోడ్డున పడ్డారని.... ఇలాంటి వాటికి ఇక ముగింపు పలకాలని సీఎం అన్నారు. ఆన్‌లైన్‌లో భూరికార్డులు మార్చి ప్రజలను భయపెట్టి భూములు కొట్టేసిన ఘటనల్లో పాత్రదారులైన అధికారులపైనా, సిబ్బందిపైనా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ శాఖలో సమూల ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని.. తద్వారా ప్రజల ఆస్తులు, భూములకు రక్షణ కల్పించి వారికి భరోసా కల్పిస్తామని సీఎం స్పష్టం చేశారు.

# 12న ప్రజలముందుకి..!

- విజన్ -2047 ఫైనల్ డ్రాఫ్ట్‌పై కొనసాగుతున్న కసరత్తు
- వివిధ అంశాలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- డాక్యుమెంట్ ఆవిష్కరణకు రంగం సిద్ధం చేస్తున్న అధికార్లు



అమరావతి (చైతన్య రథం): 2047నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలిపేందుకు ప్రభుత్వం సిద్ధం చేస్తున్న విజన్ డాక్యుమెంట్‌పై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

గత అసెంబ్లీ సమావేశాల్లో స్వర్ణాంధ్ర విజన్-2047 డ్రాఫ్ట్ డాక్యుమెంట్‌ను శాసనసభ ద్వారా ప్రభుత్వం ప్రజల ముందుంచింది. నీతి ఆయోగ్‌తోపాటు పలు ప్రతిష్టాత్మక సంస్థల భాగస్వామ్యంతో విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నారు. ఇప్పటికే నిపుణులు, వివిధ ఏజెన్సీలు, మేధావులతోపాటు 17 లక్షలమంది నుంచి విజన్ డాక్యుమెంట్‌పై సూచనలు, సలహాలు తీసుకున్నారు. అందరి అభిప్రాయాలు, ఆలోచనలను పరిశీలించి పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం విజన్ డాక్యుమెంట్‌ను త్వరలో విడుదల చేసేందుకు సిద్ధమైంది.

ఇందులో భాగంగా స్వర్ణాంధ్ర విజన్ -2047ను డిసెంబర్ 12న విద్యార్థులు, సామాన్య ప్రజల సమక్షంలో ఆవిష్కరించనున్నారు. విజన్‌కు సంబంధించి సీఎం చంద్రబాబు 10 సూత్రాలను ఇప్పటికే ప్రకటించారు. పేదరికంలేని సమాజం, ఉపాధికల్పన, నైపుణ్యం- మానవవనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయంలో సాంకేతికత, అంతర్జాతీయస్థాయి మౌలిక సదుపాయాలు, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు -బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్... అనే ప్రధాన సూత్రాలు, లక్ష్యాలను సీఎం ఇదివరకే వివరించారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు అనుసరించాల్సిన ప్రణాళికపైనా స్పష్టంగా విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరిచారు. రాష్ట్రంతోపాటు జిల్లా, నియోజకవర్గం, మండలస్థాయి వరకు అభివృద్ధి కోసం విజన్ డాక్యుమెంట్‌ను సిద్ధం చేస్తున్నారు. ఈ సమీక్షలో సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, వివిధ శాఖల సెక్రటరీలు, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు.



అమరావతిలోని అమరేశ్వరుడి దర్శనానికి వచ్చిన మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దంపతులు రాజ్‌భవన్‌లోని గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆతిథ్యం తీసుకున్నారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ దంపతులను శుక్రవారం రాజ్‌భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు.







# థాంక్యూ సీఎం!



- సోర్ట్స్ పాలసీపై చంద్రబాబుకి వినూత్న కృతజ్ఞతలు
- 2కి.మీ మేర దారి పొడవునా క్రీడాహారం..
- ప్లకార్డులు, నినాదాలతో సీఎంపై ప్రశంసల జల్లు
- కార్యక్రమానికి సారథ్యం వహించిన శాప్ ఛైర్మన్ అనిమిని



అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాలుగు వేలమంది క్రీడాకారులు ముక్తకంఠంతో 'థాంక్స్' చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన నూతన క్రీడా పాలసీపై క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. క్రీడలను ప్రోత్సాహించేందుకు అత్యుత్తమ పాలసీని రూపొందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు విద్యార్థులు, క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం నారావారిపల్లె నుండి రేణిగుంట విమానాశ్రయానికి వెళ్తున్న సమయంలో శ్రీనివాస మంగాపురంవద్ద దాదాపు 2 కి.మీ మేర దారికి ఇరువైపులా క్రీడాకారులు బారులు తీరారు. 'థాంక్స్' ప్లకార్డులను ప్రదర్శిస్తూ క్రీడాకారులంతా ముక్తకంఠంతో 'థాంక్యూ సీఎం' అని చెప్పడంతో.. క్రీడాకారులను చూసి ముఖ్యమంత్రి మురిసిపోయారు. కార్యక్రమంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పాల్గొన్నారు.

క్రీడారంగానికి ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవలే క్రీడా పాలసీని ప్రకటించారు. ఐదేళ్ల జగన్ హయాంలో కునారిల్లిపోయిన క్రీడావ్యవస్థను తట్టిలేపి.. జాతీయ అంతర్జాతీయ వేదికలవైపు క్రీడాకారులను పరుగులు తీయించేందుకు అనువైన పాలసీని ప్రభుత్వం ప్రకటించడం తెలిసిందే. దేశంలో అత్యుత్తమ స్పోర్ట్స్ పాలసీగా ఏపీ నూతన క్రీడా పాలసీ రూపుదిద్దుకుంది. రాష్ట్రాన్ని క్రీడాకేంద్రంగా తీర్చిదిద్దేందుకు పాలసీలో నాలుగు లక్ష్యాలపై ప్రధానంగా దృష్టిపెట్టారు. ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా 2నుంచి 3శాతానికి పెంచుతూ నిర్ణయించారు. ఒలంపిక్స్, ఏషియన్ గేమ్స్ విజేతలకు ప్రోత్సాహకాలను భారీగా పెంచారు. ఒలంపిక్స్‌లో బంగారు పతకం సాధిస్తే ఇచ్చే



ప్రోత్సాహకాన్ని రూ.75 లక్షల నుంచి రూ.7 కోట్లకు పెంచడం ఏపీ ప్రభుత్వం ప్రకటించిన క్రీడా పాలసీలో ప్రత్యేకతలు. శాప్ ఛైర్మన్‌గా యువకుడైన అనిమిని రవినాయుడికి బాధ్యతలు అప్పగించడంతో.. రాష్ట్ర క్రీడా విభాగానికి పూర్వవైభవం తెచ్చేందుకు అనిమిని అహర్నిశలూ కృషి చేస్తున్నారు.

## అమరావతికి సీఎం చంద్రబాబు

సోదరుడు, మాజీ ఎంఎల్ఏ రామ్మూర్తినాయుడు కర్మ క్రియల ప్రక్రియ పూర్తవ్వడంతో.. తిరుపతి జిల్లా పర్యటన ముగించుకున్న సీఎం చంద్రబాబు రాష్ట్ర రాజధానికి పయనమయ్యారు. శుక్రవారం ఉదయం 11.05 గం.లకు రేణిగుంట విమానాశ్రయం నుండి బయలుదేరిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్థానిక నాయకుల నుంచి సాదర వీడ్కోలు లభించింది. డిఐజి షిమోషి బాజ్‌పేయ్, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి మునిసిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య, జెసి శుభం బన్సల్, ఎంఎల్ఏలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, కోనేటి ఆదిమూలం, భానుప్రకాష్, నెలవల విజయశ్రీ, పూతలపట్టు మురళి, ఎంఎల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, మాజీ ఎంఎల్ఏ సుగుణమ్మ, శ్రీధరవర్మ తదితరులు ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు పలికారు.







# పాఠశాల విద్యావ్యవస్థకే అతిపెద్ద పండుగ

- 7న తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల మెగా సమావేశం
- రాజకీయాలకు అతీతంగా విజయవంతం చేయాలి
- ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వవిద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలకు ఇదే ఆహ్వానం
- విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బహిరంగ లేఖ

అమరావతి (చైతన్యరథం): పాఠశాల విద్యావ్యవస్థకే అతి పెద్ద పండుగగా రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 7న నిర్వహించనున్న తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం)లో పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఈ మేరకు ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వవిద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలను ఆహ్వానిస్తూ శుక్రవారం ఆయన ఒక లేఖ విడుదల చేశారు.

తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం పాఠశాలల బలోపేతానికి, విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య ఓ ఆత్మీయ వారధిని నిర్మిస్తుంది.

ఎడ్యుకేట్, ఎంగేజ్, ఎంపవర్ లక్ష్యాలతో దేశంలోనే తొలిసారిగా రాష్ట్రమంతా ఒకేసారి డిసెంబర్ 7న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం పండుగ వాతావరణంలో నిర్వహించాలని నిర్ణయించాం. ఇందులో వార్డు సభ్యుల నుంచి పార్లమెంటు సభ్యుల వరకూ... సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి వరకూ ప్రజాప్రతినిధులు అందరూ రాజకీయాలకు అతీతంగా.. అంతా ఒకే పాఠశాలలో కాకుండా, వారి వారి గ్రామాల పాఠశాలల్లో జరిగే మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సమావేశం ద్వారా పిల్లల చదువు, ప్రవర్తన, క్రమశిక్షణ గురించి తల్లిదండ్రులు తెలుసుకోవచ్చు. పిల్లల సమస్యలు, అభ్యసనా సామర్థ్యాలు, క్రీడలు, కళల పట్ల ఆసక్తులను టీచర్ ముందుంచి వారిని ఆయా అంశాల్లో మరింతగా పరిణతి సాధించేలా ప్రోత్సహించవచ్చు. విద్యావ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచడం.. విద్య నేర్చుకునే పిల్లలు, వారి తల్లిదండ్రులను పాఠశాలలకు దగ్గర చేయడం అనేది మన ప్రభుత్వ లక్ష్యం. పేరెంట్-టీచర్ మీటింగుకి హాజరయ్యే ప్రజాప్రతినిధులు అందరూ ఏ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నా.. మీ పార్టీ జెండాలు, కండువాలు, రంగులు వేసుకుని రావొద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. పాఠశాలలకు విరాళాలు ఇచ్చిన దాతలు, పాఠశాలల అభివృద్ధికి దోహదపడే పూర్వవిద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా డిసెంబర్ 7న జరగబోయే మెగా పేరెంట్ - టీచర్ మీటింగ్‌లో భాగం కావాలని మనస్ఫూర్తిగా కోరుతూ అందరికీ ఇదే నా ఆత్మీయ ఆహ్వానం అని మంత్రి లోకేష్ తన లేఖలో పేర్కొన్నారు.




## జగన్‌కు 'ఆంధ్ర భ్రష్ట రత్న' అవార్డు ఇవ్వొచ్చు

- పిట్టలదొర, బెయిల్ పక్షి.. టైటిళ్లకూ అర్హుడే
- మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా



అమరావతి (చైతన్యరథం): అదానీ విద్యుత్ కుంభకోణం కేసులో మొగుడ్ని కొట్టి మొగసాలకెక్కిన చందంగా జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకొని రాష్ట్ర ప్రజల నెత్తిన రెండు లక్షల కోట్ల రూపాయాల భారాన్ని మోపిన జగన్ రెడ్డి.. నిజాన్ని ఒప్పుకోకుండా, పైపైచ్చు తానేదో తక్కువ ధరకు ఒప్పందం చేసుకున్నానని, అందుకు తనకు బిరుదులు, అవార్డులు కూడా ఇవ్వొచ్చునంటూ విడ్డూరంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. జగన్ రెడ్డికి నిజంగానే కొన్ని అవార్డులు, బిరుదులు ఇవ్వొచ్చునంటూ అనగాని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన అవినీతి సామ్రాజ్యాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లి ప్రపంచ స్థాయిలో అవినీతి పరుడిగా పేరు సంపాదించినందుకు 'ఇంటర్నేషనల్ క్రిమినల్' అనే అవార్డు ఇవ్వొచ్చని చురకలు వేశారు. ప్రజా రాజధాని అమరావతి పై హామీని తుంగలో తొక్కినందుకు.. నెరవేర్చలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసగించినందుకు 'నమ్మక ద్రోహి' అనే అవార్డు, ఆర్థిక నేరగాడిగా జైలు శిక్ష అనుభవించి దేశంలోనే అందరి కన్నా ఎక్కువ కాలం బెయిల్ పైన బయట ఉన్న వ్యక్తిగా ' బెయిల్ పక్షి' అనే బిరుదు ఇవ్వాల్సిందేనని అనగాని హేళన చేశారు. పదే పదే అబద్దాలు చెబుతూ చెయ్యని, చేయలేని గొప్పులు చెప్పుకునే జగన్ రెడ్డికి 'పిట్టల దొర' టైటిల్ కచ్చితంగా సరిపోతుందని ఎద్దేవా చేశారు. సిగ్గు, లజ్జ ఉన్న ఏ వ్యక్తి కూడా చేయని విధంగా సొంత చెల్లెళ్లనే రోడ్ల మీదకు ఈడ్చి వారి పరువు తీసే లాగా సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెట్టించి, వారి వ్యక్తిత్వ హననానికి పాల్పడినందుకు 'ఆంధ్ర భ్రష్ట రత్న' అవార్డు, ఐదేళ్ల పాలనలో హత్యలు, దాడులతో హడలెత్తించినందుకు 'నరరూప రాక్షసుడు' బిరుదు సరిగ్గా సరిపోతుందని ఒక ప్రకటనలో మంత్రి అనగాని దుయ్యబట్టారు.

# పోలవరం ఎత్తులో రాజీ ప్రసక్తేలేదు

## 45.72 మీ. ఎత్తులోనే నిర్మించి తీరుతాం

- మంత్రి నిమ్మల ఉద్ఘాటన
- 41.15 మీ.ఎత్తు ప్రతిపాదన జగన్ ప్రభుత్వానిదే
- ఫేజ్-1, ఫేజ్-2కు బీజం పడింది వైసీపీ హయాంలోనే
- వాస్తవాలు దాచి సాక్షి పత్రికలో విష ప్రచారం
- ఆర్టీఐ ప్రశ్నకు పీపీఏ సమాధానం వైసీపీకి చెంపపెట్టు
- నదుల అనుసంధానం సీఎం చంద్రబాబు ధ్యేయం
- గోదావరి జలాలను ఉత్తరాంధ్ర, రాయల సీమకు అందిస్తాం

అమరావతి (చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తులో నిర్మించి నీటిని నిల్వ చేసే విషయంలో ఎంతమాత్రం రాజీ పడబోమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామా నాయుడు ఉద్ఘాటించారు. పోలవరం చరిత్రలో 41.15మీటర్లు అంటూ ఫేజ్-1కు బీజం పడింది, వేసింది వైసీపీ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. 45.72 మీటర్లకు కాకుండా 41.15మీటర్ల ఎత్తుకే నీళ్లు నింపడం అనే ప్రతిపాదనను 2021లో జగన్ ప్రభుత్వమే కేంద్రానికి పంపిందని పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ(పీపీఏ) కుండబద్దలు కొట్టినట్టుగా వెల్లడించిందని మంత్రి నిమ్మల తెలిపారు. కూటమి పభుత్వం వచ్చాక పోలవరం ఎత్తు తగ్గించేస్తోందంటూ వైసీపీ చేస్తున్న విషప్రచారానికి, కారుస్తున్న మొసలి కన్నీటికి సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా అడిగిన ప్రశ్నకు పీపీఏ ఇచ్చిన సమాధానం చెంపపెట్టన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి నిమ్మల మాట్లాడుతూ ప్రధాన డ్యామ్‌లో 41.15 మీటర్ల ఎత్తుకు నీటి నిల్వను పరిమితం చేయాలనే నిర్ణయం తీసుకున్నది జగన్ ప్రభుత్వమేనని పీపీఏ తేల్చి చెప్పిందన్నారు. ఎత్తు తగ్గింపు, ఫేజ్ 1,ఫేజ్-2లుగా ప్రాజెక్ట్ విభజన, డయాఫ్రమ్ వాల్ విధ్వంసం అన్ని జగన్ అరాచక పాలన లోపాలే అని ఘాటుగా విమర్శించారు. గత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈఏడాది ఫిబ్రవరి 29వ తేదీన 41.15 మీటర్ల ఎత్తుకు పోలవరం ప్రాజెక్టును నిర్మిస్తామని కేంద్రానికి ప్రతిపాదన పంపగా రివైజ్డ్ కాస్ట్ కమిటీ రూ.47వేల 617 కోట్లు ఆమోదం తెలిపిందని, ఈ ప్రకారం కేంద్ర కేబినెట్ పోలవరానికి రూ.12వేల 157 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. కాని వైసీపీ నేతలు పోలవరం ప్రాజెక్టుపై విషంచిమ్మడంతో పాటు, వారికి చెందిన సాక్షి పత్రిక నిత్యం ప్రజలను తప్పుదోవ పట్టించేవిధంగా విషపు రాతలు రాస్తోందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును, డయాఫ్రంవాల్‌ను విధ్వంసం చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబు నేతృత్వంలో పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ పునర్నిర్మాణంలో పాటు, ఇతర పనులను తిరిగి ప్రారంభించామని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.

### సవాల్ విసిరితే తోక ముడిచారు

2014-2019లో టీడీపీ ప్రభుత్వ పాలనలో పోలవరం ప్రాజెక్టు ఫేజ్-1, ఫేజ్-2 అని కానీ, ఎత్తు తగ్గింపు ప్రతిపాదనలు కానీ ఉంటే సాక్ష్యం చూపాలని తాను శాసనమండలిలో సవాలు విసిరితే వైసీపీ సభ్యులు తోకముడిచారని మంత్రి నిమ్మల విమర్శించారు. ఒక అబద్ధాన్ని 100 సార్లు చెప్పినా నిజం కాదన్న సత్యాన్ని మాజీ సీఎం జగన్ గ్రహించాలని హితవు పలికారు. ఆంధ్రుల జీవనాడి, రాష్ట్రంలో సంపద సృష్టికి కీలకమైన పోలవరం ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.

### వేగవంతంగా పోలవరం నిర్మాణం

సీఎం చంద్రబాబు ఆలోచన మొత్తం నదుల అనుసంధానం ప్రక్రియ మీదేనని, అందుకు పునాది పోలవరం ప్రాజెక్టని తెలిపారు. గోదావరి మిగులు జలాలను నదుల అనుసంధాన ప్రక్రియ ద్వారా ఉత్తరాంధ్ర, రాయలసీమలకు తరలిస్తామని మంత్రి చెప్పారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్నది ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కారు కాబట్టి పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు సారథ్యంలో వేగవంతంగా పూర్తి చేసి తీరుతామని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.




### అబద్ధాలకు పేటెంట్.. అవినీతిలో అనకొండ

ఆదానీ అవినీతి కేసులో తన పేరు లేదంటూ జగన్ పెద్దలాజిక్ మాట్లాడుతున్నారు.మరి అప్పుడు సీఎంగా ఎవరున్నారు? భారతిరెడ్డా.. సజ్జల రామ కృష్ణారెడ్డా.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డా అంటూ నిమ్మల ప్రశ్నించారు. అబద్ధాలకు జగన్ పేటెంట్ అని, అవినీతిలో అనకొండ అని విమర్శించారు. నాడు ఒప్పందంపేరుకు సెకీకి,రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య జరిగినా.. అసలు ఒప్పందం రాష్ట్ర ప్రభుత్వానికి,అదానీకి మధ్యనే అనే విషయం అందరికీ తెలిసిందే అన్నారు.జగన్ హయాంలో రాష్ట్రం అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా తయారయింది, ఆయన చేసింది సంపద సృష్టి కాదు, సర్వనాశనం అన్నారు. జగన్ మోహన్‌రెడ్డి 2019-24లో సంపద సృష్టించి ఉంటే,తనపాలనా కాలంలో ఎందుకు 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచవలసి వచ్చిందని మంత్రి నిమ్మల సూటిగా ప్రశ్నించారు. అంతే కాకుండా ట్రూ అప్ ఛార్జీలు, సర్‌ఛార్జీల పేరుతో పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచారని ధ్వజమెత్తారు. 2014లో విభజన జరిగిన తరువాత రాష్ట్రం విద్యుత్ లోటులో ఉంటే చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత 2014-19పాలనా కాలంలో ఆయన తీసుకున్న నిర్ణయాలతో మిగులు విద్యుత్‌రాష్ట్రంగా మార్చి, ఐదేళ్లలో ఒక్కసారి కూడా ఛార్జీలు పెంచకుండా, ప్రజలపై భారం వేయకుండా అంతరాయాలు లేని విద్యుత్‌ను అందించామనే విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునన్నారు.2019-24లో జగన్ చేసిన పాపాల వల్ల డిస్కంలు అప్పుల్లో కూరుకుపోయాయని,అప్పులు దాదాపు రూ.18వేలకోట్లు ఇప్పటికీ వెంటాడుతున్నాయన్నారు. ఇటీవలే మొదటి విడతగా డిస్కంలకు రూ.5వేల కోట్లు చెల్లించగా,మరిన్ని విడతల చెల్లింపుల కోసం డిస్కంలు ఎదురు చూస్తున్నాయని మంత్రి నిమ్మల వివరించారు.

# అమరావతిలో ఈఎస్ఐ హాస్పిటల్, మెడికల్ కాలేజీ

- 20 ఎకరాల కేటాయింపునకు కేబినెట్ సబ్ కమిటీ ఆమోదం
- గతంలో భూములు తీసుకున్న మరికొన్ని సంస్థలకూ ఓకే
- గత ప్రభుత్వ మూడు ముక్కలాటతో భూములు తీసుకున్నా ముందుకు రాని సంస్థలు
- డిసెంబర్ చివరికి సంస్థలకు భూ కేటాయింపులు పూర్తి
- జనవరి మొదటి వారం నుంచి రాజధాని నిర్మాణ పనులు
- మంత్రి నారాయణ వెల్లడి



అమరావతి (చైతన్యరథం): గత ప్రభుత్వ మూడు ముక్కలాటతో రాజధాని అమరావతిలో కార్యాలయాల ఏర్పాటుకు సంస్థలు ముందుకు రాలేదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ ధ్వజమెత్తారు. 2019కి ముందు 131 సంస్థలకు భూములు కేటాయించగా... వాటిలో కొన్ని మాత్రమే తమ కార్యాలయాల నిర్మాణాలు ప్రారంభించాయన్నారు. భూములు కేటాయించిన ఇతర సంస్థల నుంచి రాతపూర్వకంగా వివరాలు కోరుతున్నట్లు మంత్రి తెలిపారు. రాజధానిలో సంస్థలకు భూ కేటాయింపులపై ఏర్పాటైన కేబినెట్ సబ్‌కమిటీ సచివాలయంలో శుక్రవారం సమావేశమైంది. మంత్రులు నారాయణ, కొల్లు రవీంద్రతో పాటు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రులు పయ్యావుల కేశవ్, టీజీ భరత్, కందుల దుర్గేష్, గుమ్మిడి సంధ్యారాణి జూమ్ ద్వారా సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 2019కి ముందే టీడీపీ ప్రభుత్వ హయాంలో అమరావతిలో 131 సంస్థలకు భూములు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. అయితే ఆయా సంస్థలకు కేటాయించిన భూములను సంబంధించి కాలపరిమితి ముగియడంతో తిరిగి వారి నుంచి రాత పూర్వకంగా అంగీకారం తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. తాజాగా అమరావతిలో భారీ స్థాయిలో ఈఎస్ఐ ఆసుపత్రి, మెడికల్ కాలేజీ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు కేబినెట్ సబ్ కమిటీ ఆమోదం తెలిపిందని మంత్రి నారాయణ వెల్లడించారు. అలాగే గతంలో భూములు పొందిన కొన్ని సంస్థలకు పూర్తి అంగీకారం తెలుపుతూ మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుందన్నారు. ఆయా సంస్థల వివరాలు..

సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్స్ అండ్ డిజైన్ (CITD) – 5 ఎకరాలు
ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ(IGNOU)– 0.8 ఎకరాలు
బసవతారకం క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ – 15 ఎకరాలు
లార్సన్ అండ్ టుబ్రో స్కిల్ ట్రెనింగ్ ఇన్‌స్టిట్యూట్ – 5 ఎకరాలు
బ్రహ్మకుమారి ఎడ్యుకేషన్ సొసైటీ –10 ఎకరాలు
టీటీడీకి గతంలో కేటాయించిన 25ఎకరాలకు పూర్తి అంగీకారం

గతంలో ఇచ్చిన వారికి అప్పటి ధరలకే భూములు ఇస్తున్నామన్నారు మంత్రి నారాయణ తెలిపారు. దీంతో పాటు ఆయా సంస్థలకు ఇతర రాష్ట్రాల్లో ఎంత భూమి కేటాయించారు.. ప్రస్తుతం ఎంత అవసరం అనేదానిపై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు. కొత్తగా భూ కేటాయింపులు చేసే సంస్థలకు ధరల అంశంలో ఒక పాలసీ రూపొందిస్తామన్నారు. అన్ని సంస్థలకు డిసెంబర్ నెలాఖరులోగా భూకేటాయింపులు పూర్తవ్వాలని అధికారులను ఆదేశించామని తెలిపారు.

### జనవరి నుంచి రాజధాని నిర్మాణ పనులు

వచ్చే జనవరి నుంచి రాజధానిలో నిర్మాణ పనులు మొదలవుతాయని మంత్రి నారాయణ తెలిపారు. డిసెంబరు నెలాఖరుకల్లా 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు, మిగతా టవర్ల నిర్మాణాల కు టెండర్లు పూర్తవుతాయన్నారు. గతంలో పనులు నిలిచిపోయిన వాటికి సంబంధించి టెండర్ ఒప్పందాలు రెండు మూడు రోజుల్లో రద్దు చేస్తామన్నారు. ఆ వెంటనే కొత్తగా టెండర్లు పిలుస్తామని తెలిపారు.

### జగన్‌తో రాష్ట్రానికి తీరని నష్టం: కొల్లు రవీంద్ర

మాజీ సీఎం జగన్ రాజధానిపై చేసిన గందరగోళంతో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గత ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి లేకుండా తీవ్ర అన్యాయం జరిగింది.

కూటమి ప్రభుత్వం ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తోంది. కూటమి ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటోందని, రాజధాని విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలే ఇందుకు నిదర్శనమని మంత్రి కొల్లు స్పష్టం చేశారు.

---



### విశాఖ డెయిరీలో అవినీతిపై విచారణకు సభాసంఘం

- చైర్మన్‌గా జ్యోతుల నెహ్రూ
- నివేదికకు రెండు నెలల గడువు

అమరావతి (చైతన్యరథం): విశాఖ డెయిరీలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ కోసం ప్రత్యేక సభా సంఘాన్ని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నియమించారు. ఈ నెల 20న శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానం మేరకు హౌస్ కమిటీని ఏర్పాటు చేసినట్లు స్పీకర్ తెలిపారు.

#### కమిటీ చైర్మన్: జ్యోతుల నెహ్రూ

కమిటీ సభ్యులుగా బొండా ఉమామహేశ్వరరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, పల్లా శ్రీనివాసరావు, గౌతు శిరీష, ఆర్.వి.ఎస్.కే.కె. రంగారావు, దాట్ల సుబ్బరాజులను నియమించారు. సమగ్రంగా విచారణ జరిపి, రెండు నెలల లోపు విచారణ పూర్తి చేసి నివేదికను సమర్పించాల్సిందిగా కమిటీని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఇది ఒక కీలక అడుగుగా ఆయన అభిప్రాయపడ్డారు.

# అడ్డంగా దొరికిపోయి ఇప్పుడు బుకాయింపా...

- సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో ముమ్మాటికీ అవినీతి
- సెక్ నివేదికలో ఏపీ చీఫ్ మినిస్టర్ అని స్పష్టంగా ఉంటే.. పేరు లేదని జగన్‌రెడ్డి విచిత్రంగా మాట్లాడుతున్నారు
- 2014 ధరలతో పోల్చుకుని మాట్లాడటం విడ్డూరం
- అప్పట్లో ఒక మెగావాట్‌కు ప్యానళ్ల ఖర్చు రూ.15 కోట్లు.. ఇప్పుడు అవే ప్యానళ్ల ఖర్చు రూ.50 లక్షలు మాత్రమే
- ఈ కేసులో ఆయన ఫలితం అనుభవించక తప్పదు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి



అమరావతి(చైతన్యరథం): సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందాల కోసం జగన్మోహన్‌రెడ్డి లంచం తీసుకున్నారని ఎఫ్‌బీఐ ఇప్పటికే స్పష్టం చేసింది.. అడ్డంగా బుక్ అయి ఇప్పుడు బుకాయిస్తామంటే కుదరదు.. సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో ఆయన ముమ్మాటికీ అవినీతికి పాల్పడ్డారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో యూనిట్ రూ.5కి కొనుగోలు చేస్తే తాను రూ.2.49 కొనుగోలు చేశామని జగన్‌రెడ్డి చెబుతున్నారు. 2014లో ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన సోలార్ ప్యానల్స్, ఇతర పరికరాల కోసం రూ.15 కోట్లు ఖర్చు అయ్యేది.. ఇప్పుడు అవే పరికరాలు రూ.50లక్షలకు వచ్చేస్తున్నాయి. ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్న టెక్నాలజీతో ఇలాంటి పరికరాల ధరలు తగ్గుతున్నాయనే కనీస పరిజ్ఞానం కూడా జగన్‌రెడ్డికి లేకుండా పోయిందని మండిపడ్డారు.

### 2014 ధరలతో పోల్చడం హాస్యాస్పదం

1994లో నేను మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో అప్పుడప్పుడే సెల్ ఫోన్లు వస్తున్నాయి. వాకీటాకీలా ఉండే ఫోన్‌ను నేను వాడాను. అప్పట్లో నేను అవుట్ గోయింగ్ కాల్ చేసినా, నాకు ఇన్ కమింగ్ కాల్ వచ్చినా నిమిషానికి రూ.16 పడేది. ఇప్పుడు జస్ట్ మంత్లీ చార్జెస్ చెల్లిస్తే ప్రపంచంలో ఎక్కడికైనా ఉచితంగా చేసుకునే సౌలభ్యాన్ని టెక్నాలజీ తెచ్చి పెట్టింది.టెక్నాలజీ తెచ్చిన మార్పులను జగన్మోహన్‌రెడ్డి విస్మరించి 2014 ధరలతో పోల్చి తక్కువని చెప్పు కోవడం విడ్డూరంగా ఉంది. 2021లో గుజరాత్ యూనిట్ రూ.1.99కే సోలార్ విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. అదే సమయంలో జగన్ యూనిట్‌కు 50పైసలు పెంచి ఒప్పందం చేసు కున్నాడు. అదానీ నుంచి రూ.1750 కోట్లు లంచంగా తీసుకునే 50 పైసలు పెంచి రూ.2.49కి ఒప్పందం కుదుర్చుకున్నారు. జగన్ అప్పట్లో గుజరాత్ కన్నా 10 పైసలో, 20 పైసలో తగ్గించి ఇప్పుడు గొప్పలు చెప్పుకుని ఉంటే బాగుండేది. 2014 ధరలకు 2021లో పోల్చుకుని తాను గొప్పని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

### పేరు లేదని బుకాయింపు సిగ్గుచేటు

అదానీ తనకు లంచం ఇచ్చినట్లు ఎక్కడుందని జగన్‌రెడ్డి బుకాయించడం కూడా విచిత్రమే..అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (సెక్) దర్యాప్తు నివేదికలో ఏపీ చీఫ్ మినిస్టర్ అని స్పష్టంగా ప్రస్తావించింది. ఏపీ చీఫ్ మినిస్టర్‌ను గౌతమ్ అదానీ కలిసిన ముడుపుల విషయం మాట్లాడిన తర్వాతే సెకీతో ఒప్పందానికి ఏపీ అంగీకరిం చిందని అజూర్ ప్రతినిధులకు అదానీ గ్రూప్ సమాచారం పంపిందని సెక్ స్పష్టం చేసింది. 2021లో ఏపీ చీఫ్ మినిస్టర్ అంటే జగన్మోహన్‌రెడ్డి కాదా... ఈ విషయం చిన్న పిల్లలను అడిగినా చెప్పరా అని ప్రశ్నించారు. ఆయన ఏపీకి మాజీ ముఖ్యమంత్రి అని చెప్పుకునేందుకు కూడా సిగ్గుపడే పరిస్థితి వస్తోందని ధ్వజమెత్తారు. రెండు డజన్ల కేసు లతో 12 ఏళ్లుగా ఈడీ, సీబీఐలు తనను ఏం పీకలేకపోయాయనే దీమాతో ఆయన ఉన్న ట్టున్నారు. ఇప్పుడు జగన్‌రెడ్డి బుక్ అయింది అంతర్జాతీయస్థాయిలో.. బుక్ చేసింది ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(ఎఫ్‌బీఐ), సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్(సెకి).. అవి ప్రపంచంలోనే అత్యంత ప్రాధాన్యం కలిగినవని మరిచిపోవద్దని హితవు పలికారు. జగన్ లంచం తీసుకున్నాడని స్పష్టంగా బయటకు వస్తే తాను కాదు..2021లో ఉన్న అప్పటి సీఎం అని చెప్పడం విచిత్రంగా ఉంది. సీఎంగా ఆయన చేసిన పాపాలతో రాష్ట్రంతో పాటు ప్రజలు నష్టపోయారు. పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలను కోల్పో యాం. రెండు డజన్ల కేసుల సంగతేమో ఈ కేసుకు సంబంధించి మాత్రం కొద్ది నెలల్లోనే ఫలితం అనుభవించక తప్పదని స్పష్టం చేశారు.

చైతన్యరథం

# గిరిజన ప్రాంతాల్లో రహదారులకు ప్రాధాన్యం

- డోలి మోత గ్రామాల్లో సమస్య నివారణకు చర్యలు
- వసతిగృహాల్లో ఆహార మెనూలో మార్పులు తీసుకొస్తాం
- మహిళా శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి
- పాచిపెంటలో అదనపు వసతి భవనం ప్రారంభం

పాచిపెంట-పార్వతీపురం మన్యం(చైతన్యరథం): డోలి మోతలు గల గ్రామాలకు రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు మహిళా శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. పాచిపెంటలో రూ.1.75 కోట్లతో నిర్మించిన గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల అదనపు వసతి భవనాన్ని మంత్రి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డోలి మోతలు గల గ్రామాలకు రహదారులు నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చి డోలి సమస్య నివారణకు చర్యలు చేపడుతు న్నట్లు చెప్పారు. రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో రెండు వేల రహదారుల నిర్మాణానికి రూ. 2,500 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గిరిజన గ్రామాల్లో డోలి మోతలు నివారణకు గిరి వైద్య ఆరోగ్య కేంద్రాలు (కంటైనర్ ఆసుపత్రులు) ఏర్పాటు చేశామని తెలిపారు. అదనపు వసతి అవసరమైన ఆశ్రమ పాఠశాలల్లో నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో శీతాకా లంలో చలి తీవ్రత నుంచి దూరంగా ఉండేందుకు పక్కా భవనాలు దోహదం చేస్తాయని వివరించారు.

### మరుగుదొడ్ల నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలి

వసతిగృహాల్లో విద్యార్థుల ఆహార మెనూలో మార్పులు తీసుకువస్తున్నట్లు మంత్రి చెప్పారు. కొత్త ప్లేట్లు, గ్లాసులు, దుప్పట్లు, బెడ్ షీట్లు పంపిణీ చేస్తా మని తెలిపారు. పాచిపెంట గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కుమారి అనే విద్యార్థి మంత్రి రాకపై కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ వసతిగృహంలో 370 మంది



విద్యార్థులకు తగిన మరుగుదొడ్లు లేవని, అదనంగా మరుగుదొడ్లు నిర్మిం చాలని కోరగా అంచనాలు తక్షణం తయారు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ కార్య నిర్వహక ఇంజనీర్‌ను ఆదేశించారు. రహదారి పక్కన ఆశ్రమ పాఠశాల ఉన్నందున ప్రహరీ గోడకు పైభాగంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులు థింసా, పిరమిడ్స్, ఆసనాలు, సంప్రదాయ నృత్య ప్రదర్శన నిర్వహించి అల రించారు. విద్యార్థులతో కలిసి మంత్రి థింసా నృత్యం చేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీ రింగ్ అధికారి ఎ.మణిరాజ్, తహసీల్దార్ డి.రవి, సహాయ గిరిజన సంక్షేమ అధికారి కె.శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు తదిత రులు పాల్గొన్నారు.





# రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయ విధానం భేష్

- అంతర్జాతీయ బృందం ప్రశంసలు
- కుప్పంలో పలు క్షేత్రాల సందర్శన

కుప్పం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆగ్రో ఎకాలజీ, వాతావరణ, ఆహారం, ఆరోగ్య సవాళ్లకు పరిష్కారాలను చూపుతున్నారని అంతర్జాతీయ వ్యవసాయ ప్రతినిధులు ప్రశంసించారు. ప్రకృతి వ్యవసాయ విధానాలపై అధ్యయనం చేస్తున్న 20 దేశాలకు చెందిన 51 మంది అంతర్జాతీయ ప్రతినిధులు శు క్రవారం చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో పర్యటించి వేర్వేరు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. వాతావరణంలో వస్తున్న మార్పులు, ఆహార భద్రత, ఆరోగ్యం, తదితర అనేక సవాళ్ళకు సమాధానంగా రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయ విధానాలు అమలు చేయడం ప్రశంసనీయమని అంతర్జాతీయ ప్రతినిధుల బృందం పేర్కొంది. రైతు సాధికార సంస్థ ద్వారా అమలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం రూపొందించిన సార్వత్రిక సూత్రాలు ప్రపంచంలో మరెక్కడా చూడలేదని తెలిపింది. ఈ సూత్రాలు అనేక సవాళ్లను అధిగమించేలా ఉన్నాయని, ఇవి ప్రపంచానికి ఎంతో అవసరమని అంతర్జాతీయ ప్రతినిధులు తెలిపారు. చిన్న స్థాయి రైతుల కోసం ఇది గొప్ప అనుభవ మార్పిడి సమావేశమని పేర్కొన్నారు. పనామా, బ్రెజిల్, గాంబియా, దక్షిణ కొరియా, ఇండోనేషియా, నెదర్లాండ్స్, తదితర దేశాల నుంచి ఆగ్రో ఎకాలజీ నిపుణులు, పరిశోధకులు, రైతు నాయకులు, వ్యవసాయ నిపుణులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.



అంతకు ముందు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో రైతు సాధికార సంస్థ సీనియర్ అధికారులు ప్రకృతి వ్యవసాయం కోసం అమలు చేస్తున్న తొమ్మిది సూత్రాలను అంతర్జాతీయ బృందానికి వివరించారు. అనంతరం మూడు బృందాలుగా విడిపోయిన అంతర్జాతీయ ప్రతినిధులు కుప్పం మండలంలోని సీగలపల్లి, ఆంకిరెడ్డిపల్లి, సింగా సముద్రం, జీడిమాకులపల్లి గ్రామాల్లో పర్యటించి వేర్వేరు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. క్షేత్ర పర్యటనల్లో భాగంగా రైతు సాధికార సంస్థ అధికారులు బీజామృతం, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, విత్తన గుళికల తయారీని డెమో పద్ధతిలో ప్రదర్శించారు.

ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన అంతర్జాతీయ బృందం వ్యవసాయ సూత్రాలు, వనరుల వినియోగం గురించి అవగాహన చేసుకోవడంతో పాటు రసాయనిక వ్యవసాయ క్షేత్రాలను కూడా పరిశీలించి రెండింటికీ మధ్య గల తేడాలను పరిశీలించింది.

ప్రకృతి వ్యవసాయ రైతులు జీ కృష్ణ మూర్తి, కె.ఎం. వెంకటరమణ, జి.వి. సత్యనారాయణ, ఎం. మురుగేష్, ఆర్. హనుమంత కుమార్ అనుసరిస్తున్న ఎ గ్రేడ్ మోడల్స్, రైతులకు ఏడాది పొడవునా ఆదాయం కల్పించే నమూనా, షేడ్‌నెట్ కూరగాయలు, సూర్యమండలం, కాంపాక్ట్ బ్లాక్ మోడళ్లను బృంద సభ్యులు సందర్శించారు.

రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం అమలులో విశిష్టతను ప్రపంచానికి తెలియజేసేందుకు ఈ పర్యటన ఉపయోగపడుతుందని బృంద సభ్యులు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ విధానం అమలులో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించేందుకు, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రోత్సహించేందుకు కూడా ఈ పర్యటన ఉపకరిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ ముని రత్నం, ఏపీసీఎన్ఎఫ్ రీజనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ చక్రాల చంద్రశేఖర్ మునిరత్నం, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ మురళీకృష్ణ, జిల్లా మేనేజర్ వాసు, రైతు సాధికార సంస్థ అధికారులు రాము, భాగ్యలక్ష్మి, సురేష్, జిల్లా స్థాయి మేనేజ్మెంట్ ప్రొఫెషనల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# జగన్‌రెడ్డికి ఈ అవార్డులు సమంజసమే?

తాండమురిరి ఊసరవెల్లి అయినట్టు.... జగన్మోహన్‌రెడ్డికి లండన్ మందులు పనిచేయక పిచ్చి ముదిరి, సైకోయిజం మరింత పెరిగిపోతోందని నిన్న తాను నిర్వహించిన సాక్షి పత్రిక, ఛానల్‌కు సంబంధించిన విలేకరుల సమావేశం స్పష్టం చేసింది. నేను రాష్ట్రం నెత్తిన దాదాపు రూ.2లక్షల కోట్ల భారాన్ని మోపడానికి రూ.1,750 కోట్లు లంచం తీసుకుంటే.. నన్ను తప్పు చేశానని అనడం మీకు న్యాయమా? అని ఓవైపు మీడియాను, మరోవైపు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించాడు. అక్కడితో ఆగకుండా మరో నాలుగు అడుగులు ముందుకువేసి జగన్ మాట్లాడుతూ.... ఇంతటి ఘనకార్యం చేసిన నాకు శాలువాలు కప్పండి... అభినందన సభలు పెట్టి పొగడండి... వీలైతే భజనలు చేస్తూ నన్ను కీర్తించండి. ఏమైనా అవకాశాలుంటే అవార్డులు ఇచ్చి సన్మానించండి. అంతేకాని నేను లంచం తీసుకుంటే తప్పు అంటున్నారు, రాష్ట్రంపై అప్పుల భారాన్ని మోపితే అన్యాయం అంటున్నారు, విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేస్తే నాపై అభాండాలు వేసి నాపై తప్పుడు కథనాలు ప్రచురిస్తున్నారంటూ జగన్మోహన్‌రెడ్డి ఈనెల 28న నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆవేదనను వెళ్లగక్కాడు. వాస్తవంగా ఈ రాష్ట్రంలో ఉన్న మీడియా సంస్థలు, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవాళ్లు, అన్ని రాజకీయ పక్షాలు జగన్మోహన్‌రెడ్డికి ఘన సన్మానం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పక తప్పదు. ఎందుకంటే జగన్మోహన్‌రెడ్డి మానసిక పరిస్థితి రోజురోజుకూ విషమిస్తోంది. ఈ రాష్ట్రాన్ని ఐదేళ్లపాటు సర్వనాశనం చేయడంతోపాటు, రాష్ట్రం ఏమైనా తనకు పట్టనట్టు వ్యవహరించి... తన జేబులు మాత్రం ఖాళీలేకుండా నింపుకున్నందుకు ఈ రాష్ట్రం జగన్మోహన్‌రెడ్డిని సన్మానించాలి, శాలువాలు కప్పాలి, అవార్డులు కూడా ఇవ్వాలి. చరిత్రలో రెండు రకాల వ్యక్తులు నిలిచిపోతారు. 1. గొప్పవారు. 2. దుర్మార్గులు. గొప్పవారి చరిత్రను భావితరాలకు స్ఫూర్తికోసం చెబుతారు. దుర్మార్గుల చరిత్రను భవిష్యత్తు నాశనం కాకుండా చూసుకునేందుకు ఉదాహరణగా చూపుతారు. ఈ రెండింటిలో జగన్మోహన్‌రెడ్డి ఏకోవకు చెందినవాడో రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికల్లో ఓటు అనే ఆయుధం ద్వారా తేల్చిచెప్పారు. అయితే గత ఐదేళ్లలో జగన్మోహన్‌రెడ్డి నిర్వాకం, తన వ్యక్తిత్వం, పరిపాలనా వైఫల్యం, ప్రజావ్యతిరేక నిర్ణయాలు, అణచివేతలు, అక్రమ కేసులు, అడ్డగోలు కేసులు, హత్యలు, మహిళల భద్రత, ఆర్థిక నేరాలు, దోపిడీ విధానాలు తదితర అంశాలకు సంబంధించి జగన్మోహన్ రెడ్డికి కొన్ని బిరుదులు లేదా అవార్డులు ఇవ్వడం అనివార్యం. ఎందుకంటే ఆయన చేసిన కొన్ని పనులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో పీడకలలుగా చిరస్థాయిగా నిలిచిపోతాయని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.. అక్కర్లేదు!

## "వెన్నుపోటుదారుడు" జగన్‌రెడ్డి

జగన్మోహన్‌రెడ్డికి తన గుణగణాలను బట్టి వెన్నుపోటుదారుడు అనే బిరుదు ఇచ్చి, ఘనంగా సన్మానించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే... ఏరుదాటే వరకు ఓడ మల్లన్న... ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న...అనే సామెత జగన్మోహన్‌రెడ్డికి చాలా ఇష్టం. అందుకేనేమో అధికారంలోకి రాకముందు రాష్ట్ర ప్రజలు తన దగ్గరకు రాకపోయినా, తానే స్వయంగా వెళ్లి కౌగిలించుకోవడం, ముసలి వారికి ముద్దులు పెట్టడం, బుగ్గన చేతులు పెట్టి నిమరడంతో పాటు, రాష్ట్ర ప్రజలందరి నెత్తిన చేతులు పెట్టాడు. ఆ సమయంలో మీరే నావాళ్లు అని ప్రజలను నమ్మించాడు. అధికారంలోకి వచ్చాక జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి ప్యాలెస్‌కి వచ్చి ఒక్కరంటే ఒక్క సామాన్యుడు కలిసి, తన కష్టాలు చెప్పుకున్న దాఖలాలు లేవు. సమస్యలు పరిష్కారం అయిన రికార్డు లేదు. ఎందుకంటే ఈ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొన్న ప్రతి సమస్యకు మూలవిరాట్ జగన్మోహన్‌రెడ్డే కదా? అందుకే జగన్మోహన్‌రెడ్డికి వెన్నుపోటుదారుడు అనే బిరుదు తప్పకుండా ఇచ్చి సన్మానించాలి.

## "రైతుల పాలిట శాపం" జగన్

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు రాష్ట్ర రైతాంగం సుఖశాంతులతో ఉన్నారు. జగన్ సీఎం



అయినది మొదలు ఏపీలో వ్యవసాయ రంగం సంక్షోభం బాటపట్టింది. ముఖ్యంగా కౌలురైతులకు వ్యవసాయం ఉరితాడు అయ్యింది. గత ఐదేళ్లలో 4వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం ప్రకృతి విపత్తులతో రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. అప్పులభారం తట్టుకోలేక ఆత్మహత్యల బాటపట్టారు. దేశంలోనే రైతుల ఆత్మహత్యల్లో ఏపీ 3వ స్థానం, కౌలురైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలోకి వెళ్లిందంటే జగన్ పాలనలో రైతుల పరిస్థితి ఎంతటి దుర్భరంగా మారిందో కేంద్ర గణాంకాలే ప్రత్యక్ష సాక్ష్యం. జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క సాగునీటి ప్రాజెక్టునూ ముందుకు తీసుకెళ్లలేదు. అంతేగాకుండా రాష్ట్ర ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును జగన్మోహన్‌రెడ్డి గోదావరిలో ముంచి నాశనం చేసి రైతులపట్ల తన క్రూర మనస్తత్వాన్ని నిరూపించుకున్నాడు. రైతులకు సబ్సిడీలు లేవు, విత్తనాలు లేవు, పంటల బీమా లేదు, సకాలంలో ధాన్యం డబ్బులు లేవు, ఎరువులు లేవు, సహాయ సహకారాలు లేవు. మొత్తంగా చెప్పాలంటే జగన్ పాలన రైతులకు కష్టకాలంగా మారింది. రైతులను ఇంతటి దుస్థితిలోకి తీసుకెళ్లిన జగన్‌కు రైతుల పాలిట శాపం అనే బిరుదు ఇవ్వకపోతే వ్యవసాయ రంగాన్ని అవమానించినట్లే అవుతుంది.

## "మహిళా ద్రోహి" జగన్

జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో మహిళల మానప్రాణాలకు రక్షణ లేకుండాపోయిందని ఏపీ ప్రజలు చెప్పడం కాదు.. కేంద్ర గణాంకాలే చెప్పాయి. మహిళలపై దాడులు, హత్యల్లో ఏపీ నంబర్‌వన్ స్థానంలో ఉందని ఎన్సీఆర్బీ (నేషనల్ క్రైం బ్యూరో రికార్డ్స్) చెప్పకనే చెప్పాయి. జగన్మోహన్‌రెడ్డి నోరుతెరిస్తే నా అక్కచెల్లెమ్మలు అని అనేవాడు. కానీ మహిళలపై అఘాయిత్యాలు జరిగితే... చివరకు తన ఇంటికి అత్యంత దగ్గరగా కూతవేటు దూరంలో దళిత యువతి అత్యాచారానికి గురైతే కనీసం స్పందించటు వంటి మహిళా ద్రోహి జగన్మోహన్‌రెడ్డి. ఐదేళ్ల పాలనలో మహిళలపై 78,090 నేరాలు జరిగాయి. 22,278 మంది మహిళలు అదృశ్యంఅయ్యారు. 15,065 మంది మహిళలు గృహ హింసకు గురయ్యారు. మహిళలపై 14,438 దాడులు జరిగాయి. చిన్నారులపై 7,841 నేరాలు చోటుచేసుకున్నాయి. 6,604మంది మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగింది.. 5,660 మంది మహిళల విషయంలో సైబర్ నేరాలు జరిగాయి. 4,320మంది మహిళలు వలంటీర్లతో వేధింపులకు గురయ్యారు. 4,034మంది మహిళలపై అత్యాచారాలు జరిగాయి. 991మంది మహిళలు హత్యకు గురయ్యా రు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 442మంది మహిళలను వైసీపీ దుర్మార్గులు వేధించారు. 60 గ్యాంగ్ రేప్‌లు జరి గాయి. 9మంది మహిళలపై యాసిడ్ దాడులు జరిగా యి. దీన్నిబట్టి చూస్తే... జగన్మోహన్‌రెడ్డి పాలనలో మహిళలకు రక్షణ లేదనేది సుస్పష్టం. మహిళలకు అన్యాయం చేసిన జగన్మోహన్‌రెడ్డికి మహిళా ద్రోహి అనే అవార్డు ప్రకటించకపోతే మహిళాలోకాన్ని అవమా నించినట్లే కదా?

## "ప్రపంచస్థాయి ఆర్థిక నేరగాడు" జగన్

ప్రపంచంలో అగ్రరాజ్యంగా పేరుపొందిన అమెరికా కి చెందిన ప్రఖ్యాత నేర దర్యాప్తు సంస్థ ఎఫ్.బి.ఐ (ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) న్యూయార్క్ కోర్టుకు సమర్పించిన చార్జిషీటులో జగన్మోహన్‌రెడ్డి లంచం తీసుకున్నాడు లేదా లంచం తీసుకునేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడని చెప్పకనే చెప్పింది. దీంతో జగన్మోహన్‌రెడ్డి అవినీతి ప్రపంచస్థాయికి చేరిందని రుజువైంది. ఆర్థిక నేరాలతో తనస్థాయిని జగన్ ప్రపంచస్థాయికి తీసుకెళ్లడం ప్రతి వైసీపీ కార్యకర్త, నాయకుడు గర్వించదగిన విషయం. మొన్నటి వరకు జగన్మోహన్‌రెడ్డిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీ, ఐటీలలో కేసులు ఉన్నాయి. కేవలం జాతీయస్థాయిలోనే ఆర్థిక నేరగాడిగా ఉన్న జగన్, ఈ రాష్ట్రంపై రూ.2లక్షల భారాన్ని మోపేందుకు రూ.1,750కోట్లు లంచం తీసుకుని ప్రపంచస్థాయి ఆర్థిక నేరస్తుల జాబితాలో స్థానం సంపాదించు కున్నాడు. ఇలాంటి ప్రపంచస్థాయి ఆర్థిక నేరస్తుడు మన మాజీ ముఖ్యమంత్రి కావడం ఈ రాష్ట్రం చేసుకున్న దౌర్భాగ్యం. అందుకే జగన్మోహన్‌రెడ్డికి ఈ రాష్ట్ర ప్రజలంతా మూకుమ్మడిగా ప్రపంచ ఆర్థిక నేరస్తుడు అనే బిరుదునిచ్చి సన్మానించాల్సిందే.

## "నరరూప రాక్షసుడు" జగన్

జగన్మోహన్‌రెడ్డి తన చేతకాని పరిపాలనతో ఐదేళ్లలో 1,04,446 మందిని బలితీసుకున్న నరరూప రాక్షసుడు. వివిధ ఘటనల్లో లక్షమందికి పైగా ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కచ్చులూరు బోటు ప్రమాదంలో 39మంది, అన్నమయ్య ప్రాజెక్టు ఘటనలో 33మంది, విశాఖ ఎల్జీ పాలిమర్స్ ఘటనలో 13 మంది, జంగారెడ్డి కల్తీ మద్యం ఘటనలో 27మంది, జగన్ నిర్లక్ష్యంతో కరోనాతో 47,000మంది, రుయా ఆసుపత్రి, ఆక్సిజన్ అందక రాష్ట్రవ్యాప్తంగా 112 మంది, ఆత్మహత్యలతో నిరుద్యోగ యువత 21,572, రైతులు 4,000మంది, కల్తీమద్యం, శానిటైజర్ తాగి 30,000 మంది, మహిళలు 991మంది, టీడీపీ నేతలు, కార్యకర్తలు 98మంది, బీసీలు 300మంది, ఎస్సీలు 192 మంది, ఎస్టీలు 58మంది, మైనార్టీలు 11మంది ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రాన్ని శ్మశానంలా మార్చిన చేతకాని అసమర్థుడు జగన్మోహన్‌రెడ్డికి నరరూప రాక్షసుడు అనే బిరుదు ఇవ్వాల్సిందే... శాలువా కప్పి సన్మానించాల్సిందే.

## "అప్పుల అప్పారావు" జగన్

అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్మోహన్‌రెడ్డికి ఏ బిరుదిచ్చినా తక్కువే. ప్రతి మంగళవారం... అప్పులవారంగా మార్చిన వ్యక్తి జగన్. గత ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని అప్పులు తెచ్చే ఏజెంట్‌గా మార్చిన అప్పుల రత్న జగన్మోహన్‌రెడ్డి. గత ఐదేళ్లలో ఏపీలో ఒక్క పరిశ్రమ కూడా నెలకొల్పకుండా, అప్పటికే ఉన్న పరిశ్రమలను కమీషన్ల పేరుతో వేధించి రాష్ట్రంనుండి తరమేసిన ధన పిశాచి జగన్మోహన్ రెడ్డి. దీంతో రాష్ట్రంలో సంపద సృష్టించే వ్యవస్థ అంపశయ్యపైకి వెళ్లింది. ఫలితంగా జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి తన జేబులు నింపుకున్నాడన్నది అక్షర సత్యం. తన అక్రమాలు బయటకు రాకుండా ఉండేందుకు ప్రజలకు పథకాల పేరుతో పప్పు,బెల్లం పంచి నోరు మూయించాడు. ఐదేళ్లలో ఏపీ అప్పులను రూ.10లక్షల కోట్లకుపైగా తీసుకెళ్లిన జగన్‌రెడ్డికి అప్పుల అప్పారావు అనే బిరుదు ఇవ్వకపోతే ఆర్థికరంగ నిపుణులు బాధపడతారు... జగన్మోహన్ రెడ్డి మనస్తాపానికి గురవుతాడు.

## "గొడ్డలి వేటులో పోటుగాడు" జగన్

ముఖ్యమంత్రి పీఠం దక్కించుకోవడం కోసం... ప్రజల్లో సానుభూతి సంపాదించడం కోసం సొంత చిన్నాన్న వివేకానందరెడ్డిని గొడ్డలి వేటుతో లేపేసిన పోటుగాడు జగన్మోహన్‌రెడ్డి. తాను హత్య చేయించి, ఆ హత్యను చంద్రబాబుపై నెట్టేందుకునారాసుర రక్తచరిత్ర అంటూ కట్టుకథ అల్లి ప్రజల దృష్టిని మరల్చి, ఏ మార్చిన దుర్మార్గుడు జగన్. ముఖ్యమంత్రి అయిన తర్వాత తన చిన్నాన్న కేసును అంగుళం కూడా ముందుకు కదలకుండా అడ్డుకున్న కుటుంబ ద్రోహి జగన్‌రెడ్డి. వివేకానందరెడ్డి కుమార్తె సునీతరెడ్డి న్యాయపోరాటాన్ని ఎగతాళి చేయడమే కాకుండా, న్యాయపోరాటం ఆపేయాలని బెదిరించిన కర్కోటకుడు జగన్. సొంత చిన్నాన్నను దగ్గరుండి హత్య చేయడంలో కీలకపాత్ర పోషించిన అవినాష్ రెడ్డిని జగన్మోహన్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా భుజాలకెత్తుకున్నాడు. ఓ హంతకుడు అమాయకుడు అని రాష్ట్ర ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేశాడు. ఇలాంటి వ్యక్తికి గొడ్డలి వేటులో పోటుగాడు అనే బిరుదు ఇవ్వకపోతే వివేకానందరెడ్డి ఆత్మ ఘోషిస్తుంది.

## "తల్లి, చెల్లి సెంటిమెంటు లేని సిల్లీ ఫెలో" జగన్

ఆస్తుల విషయంలో తల్లి, చెల్లి అనే సెంటిమెంటు లేని సిల్లీ ఫెలో అని జగన్మోహన్‌రెడ్డి తనను తాను పలు సందర్భాల్లో నిరూపించుకున్నాడు. ఆస్తులు అడిగిన చెల్లిని, చెల్లికి తోడుగా నిలిచిన తల్లిని మెడపట్టి ఇంట్లో నుండి గెంటేసిన పుత్రరత్న జగన్‌రెడ్డి. ప్రాణభయంతో తన ఇంటినే కాదు, రాష్ట్రం వదిలి వెళ్లిపోవాల్సిన దుస్థితిని సొంత తల్లి విజయలక్ష్మికి తీసుకొచ్చిన ఘనాపాటి జగన్‌రెడ్డి. ఆస్తుల కోసం తల్లిని కోర్టుకు ఈడ్చి నీచాతి నీచమైన వ్యక్తుల జాబితాలో అగ్రతాంబూలం అందుకున్న అగ్రగణ్యుడు జగన్‌రెడ్డి. సొంత చెల్లిపై తన పేటీఎం కుక్కలతో సోషల్ మీడియాలో అడ్డగోలు పోస్టులు పెట్టించి, తన తల్లి శీలాన్ని శంకించేలా పోస్టులు పెట్టించి శునకానందం పొందిన శునకనంద రత్న జగన్‌రెడ్డి. ఇలాంటి వ్యక్తికి తల్లి, చెల్లి సెంటిమెంట్‌లేని సిల్లీ ఫెలో అనే బిరుదు ఇవ్వకపోతే ఈ రాష్ట్రంలోని తల్లులు, చెల్లెళ్లు బాధపడతారు.

## "అబద్దాలు చెప్పడంలో ఆస్కార్" జగన్

జరిగింది జరగనట్టు చెప్పడం, జరగనిది జరిగినట్టు చెప్పడంలో జగన్మోహన్ రెడ్డిది అందెవేసిన చెయ్యి. తాను చేసిన తప్పులను ఎదుటివారికి అంటగట్టడంలో నైపుణ్యం కలిగిన వ్యక్తి. తాను అబద్ధం చెబుతున్నట్టు అబద్ధానికి కూడా అనుమానం రాకుండా చెప్పగలిగే అబద్ధాలరత్న జగన్‌రెడ్డి. ముఖం దీనంగా పెట్టి, తనకు తప్పు అంటే ఏంటో తెలియదు అన్నట్టు ముఖంలో భావ వ్యక్తీకరణ చూపించడం, తనకు వచ్చీరాని తెలుగులో నత్తినత్తి పదాలతో ప్రజలకు తాను ఏం చెబుతున్నాడో అర్థం కాకుండా చెప్పడంలో తనకు తానే సాటి... అతనే జగన్మోహన్ రెడ్డి. సుదీర్ఘమైన ప్రసంగాలతో పొంతనలేని విషయాలతో ప్రజలను నిత్యం అయోమయానికి గురిచేయడం జగన్ ప్రత్యేకత. చెప్పిన అబద్ధాన్నే... పదేపదే చెప్పి అబద్ధాన్ని నిజమని నమ్మించడంలో జగన్ దిట్ట. లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టి... ప్రజలపై అప్పుల భారాన్ని మోపి... ప్రజల కోసమే తాను పుట్టినట్టు పేద ప్రజలను నమ్మించడంలో జగన్మోహన్ రెడ్డికి మరెవరూ సాటి రారు. నా ఎస్సీలు, నా బీసీలు, నా ఎస్టీలు, నా మైనార్టీలు, నా అక్కచెల్లెమ్మలు, నా రైతన్నలు, విద్యార్థులంతా నా మేనల్లుళ్లు, మేనకోడళ్లుఅంటూనే వాళ్ల భవిష్యత్తును సర్వనాశనం చేసి, తనకేమీ తెలియనట్టు నటించడంలో జగన్మోహన్ రెడ్డిని మించిన నటుడు మరొకడు ఉండడు. అందుకే జగన్మోహన్ రెడ్డి సొంత చెల్లి షర్మిల ఈరోజు ప్రెస్‌మీట్ పెట్టి తక్షణమే జగన్మోహన్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అందుకే కూటమి ప్రభుత్వం ఓసారి ఆలోచించి ఇన్ని విశిష్ట దుష్ట లక్షణాలు ఉన్న జగన్మోహన్ రెడ్డి తక్షణమే ఆస్కార్ అవార్డు ఇచ్చి సన్మానించాల్సిన అవసరం ఉందని చెప్పక తప్పదు.

- మునీంద్ర కొడాలి,
పొలిటికల్ ఎనలిస్ట్

# పారిశ్రామిక హబ్‌గా రాష్ట్రం

- పరిశ్రమల ఏర్పాటుకు పుష్కలంగా అవకాశాలు
- విజన్ -2047తో రాష్ట్రాభివృద్ధికి ప్రణాళికలు
- గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి సర్వనాశనం
- యువత పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలి
- ప్రభుత్వం అండగా ఉంటుంది
- మంత్రి కొల్లు రవీంద్ర ఉద్ఘాటన
- విజయవాడలో ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ బిజినెస్ ఎక్స్‌పో ప్రారంభించిన మంత్రి





అమరావతి (చైతన్యరథం): పరిశ్రమల స్థాపనతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటుగా రాష్ట్ర ఆర్థిక స్థితి కూడా మెరుగుపడతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విజయవాడలోని ఎస్ఎస్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ బిజినెస్ ఎక్స్‌పోను మంత్రి కొల్లు రవీంద్ర శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో ఇప్పటికే పరిశ్రమలు ఏర్పాటు చేసినవారికి, కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునే వారికి సలహాలు, సూచనలు అందించాలనే ఉద్దేశ్యంతో ఛాంబర్ ఆఫ్ కామర్స్ చర్యలు అభినందనీయం అన్నారు. రాష్ట్రంలో అపారమైన వనరులు అందుబాటులో ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకు కూడా సానుకూల వాతావరణం ఉంది. 900 కి.మీలకు పైబడి సముద్ర తీరం ఉంది. తద్వారా పర్యాటక అభివృద్ధికి, మత్స్య, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులకు పుష్కలంగా అవకాశాలున్నాయి. మన రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఖనిజ సంపదను ఉపయోగించుకుని మరిన్ని మెరుగైన పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు యువత ముందుకు రావాలని మంత్రి కొల్లు పిలుపునిచ్చారు.

**ఏది సాధించాలన్నా విజన్ అవసరం..**

ఏదైనా సాధించాలనుకుంటే అందుకు విజన్ ఎంతో ముఖ్యమం. గతంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన విజన్ 2020 అందుకు నిదర్శనం. అప్పట్లో అందరూ విజన్ 2020 అంటే నవ్వుకున్నారు.. అయితే ప్రస్తుతం దాని అభివృద్ధి ఫలాలు అనుభవిస్తున్నారు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయంతో ఐఎస్‌బీ లాంటి విద్యా సంస్థలు, మైక్రోసాఫ్ట్ లాంటి ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రానికి వచ్చి లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయి. అంతెందుకు 2014లో రాష్ట్రం ఎలా ఉంది.. ఇప్పుడెలా ఉంది. అది కాదా విజన్ అంటే. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసినా.. తిరిగి కోలుకుంటామనే నమ్మకంతో రాష్ట్ర ప్రజానీకం ఉంది. అదే నమ్మకంతో విజన్ 2047 రూపొందించాం. రాబోయే కాలంలో చేయబోయే అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక ప్రణాళికతో ముందుకు కదులుతున్నాం. చంద్రబాబు విజన్‌కు.. జగన్ రెడ్డి విధ్వంసానికి మల్లవల్లి ప్రాజెక్టు ప్రత్యక్ష నిదర్శనమని మంత్రి కొల్లు అన్నారు.

**ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందిపుచ్చుకోవాలి**

యువత పారిశ్రామిక రంగంలో అడుగు పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదే పదే కోరుతున్నారు. ఉద్యోగాలు చేయడం కాదు.. ఉద్యోగాలు సృష్టించే స్థాయికి యువత ఎదగాలని పిలుపునిస్తున్నారు. మన రాష్ట్రానికి చెందిన యువత ఎక్కడెక్కడికో వెళ్లి అక్కడ మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందిపుచ్చుకుని మన యువత ఇక్కడే కంపెనీలు ఏర్పాటు చేసి పలువురికి ఉపాధి కల్పించేలా చూడటం ప్రభుత్వ లక్ష్యం. మచిలీపట్నం నియోజకవర్గంలో త్వరలో పోర్టు నిర్మాణం పూర్తి కాబోతోంది. యువ పారిశ్రామిక వేత్తలు ఆ ప్రాంతంలో కూడా పెట్టుబడులు పెట్టి అనుబంధ పరిశ్రమల్ని ఏర్పాటు చేయాలి. రాష్ట్రాన్ని నాలెడ్జి హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఇప్పటికే ఏపీలో స్కిల్ సెన్సస్ కూడా నిర్వహిస్తున్నాం. టూరిజంలో కూడా అనేక ఉపాధి అవకాశాలున్నాయి. ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా మరిన్ని ఉద్యోగాలతో పాటుగా ఉపాధికీ పుష్కలంగా అవకాశాలున్నాయి. ఇప్పటికే అన్ని రంగాల్లో అభివృద్ధికి వీలుగా పాలసీలు ప్రకటించాం. గత పాలకుల్లా విధ్వంసాన్ని కాకుండా.. అభివృద్ధి జరగాలని బలంగా కోరుకుంటున్నాం. విజన్ 2047 ద్వారా రాష్ట్రాన్ని దేశంలోనే ఏపీని అగ్రశ్రేణి రాష్ట్రంగా మార్చేందుకు పారిశ్రామిక వేత్తలు కూడా సహకారం అందించాలని మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. అనంతరం ఎక్స్‌పోను మంత్రి ప్రారంభించారు. స్టాల్స్ అన్నింటినీ పరిశీలించారు. ప్రభుత్వ పరంగా అందుతున్న సహకారం గురించి అడిగి తెలుసుకున్నారు. వీలైనంతగా ప్రభుత్వ సహకారంతో ముందుకు కదలాలని సూచించారు. కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, విజయ డెయిరీ ఛైర్మన్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## తుపానుగా మారిన తీవ్ర వాయుగుండం

- నేటి ఉదయం పుదుచ్చేరి దగ్గరలో తీరం దాటే అవకాశం
- దక్షిణకోస్తా, రాయలసీమకు భారీ వర్షసూచన



అమరావతి (చైతన్యరథం): నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం శుక్రవారం సాయంత్రానికి తుపానుగా మారింది. దీనికి ఫెంగల్ తుపానుగా నామకరణం చేశారు. ఉత్తర-వాయువ్య దిశగా పయనించనున్న 'ఫెంగల్' తుపాను పుదుచ్చేరికి 270 కి.మీ, చెన్నైకి 300 కి.మీ. దూరంలో కేంద్రీకృతమయింది. శనివారం ఉదయానికి ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల సమీపంలో కారైకాల్, మహాబలిపురం మధ్య పుదుచ్చేరి దగ్గరలో తీరం దాటే అవకాశం ఉందని ఆయన తెలిపారు. దీని ప్రభావంతో శుక్ర, శనివారాల్లో దక్షిణకోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. ఉత్తరాంధ్రలో విస్తారంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని ఆయన చెప్పారు. తీరం వెంబడి గంటకు 45 నుంచి 65 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించారు. తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కూర్మనాథ్ వెల్లడించారు.

కాగా, ఫెంగల్ తుపాను ప్రభావంతో తమిళనాడులోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. చెన్నైలో గురువారం రాత్రి నుంచీ ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. చెంగల్ పట్టు, విల్లుపురం, కడలూరు, మైలాడుతురై, తిరువారూర్ జిల్లాలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం రెడ్ అలర్ట్ ప్రకటించింది. కడలూరు, నాగపట్నం తీరం అల్లకల్లోలంగా మారింది. పుదుచ్చేరి, కారైకల్, కడలూరులో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు.

## డ్రగ్స్, గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీ

- అదే తమ ధ్యేయమని ఈగల్ చీఫ్ రవికృష్ణ స్పష్టీకరణ
- ఎన్డీపీఎస్ చట్టం చాలా కఠినం
- ఇరుక్కుంటే 20 ఏళ్ల వరకూ జైలు
- కేసులు నమోదైతే విద్యార్థుల జీవితం నాశనమే



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చటమే తమ లక్ష్యమని 'ఈగల్' విభాగాధినేత, ఐజీ ఆకె రవికృష్ణ తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్ గ్రూప్ ఫర్ లా ఎన్ ఫోర్స్ మెంట్)ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈగల్ చీఫ్‌గా ఐజీ ఆకే రవికృష్ణను నియమించారు. రవికృష్ణ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ సరిహద్దుల్లో జరుగుతున్న గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు గ్రేహౌండ్స్ తరహాలో ఆంధ్రా-ఒడిశా పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్లు చేపడతారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈగల్ ప్రత్యేక పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అల్లూరి జిల్లాలో గంజాయి ప్రభావం ఉన్న తొమ్మిది మండలాల్లో కూంబింగ్ చేపట్టి గంజాయి సాగుకు చెక్ పెడతామన్నారు. సరిహద్దుల్లో డ్రోన్ సాయంతో గంజాయి అక్రమ రవాణా అడ్డుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని ఐజీ రవికృష్ణ తెలిపారు. విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న గంజాయి, డ్రగ్స్ వ్యాపారంపై ఉక్కు పాదం మోపుతామన్నారు. ప్రతి తల్లి ఇంట్లో పిల్లల నడవడికపై దృష్టి పెట్టాలని కోరారు. గంజాయిని ఇంట్లోకి రాకుండా నిలుపరించాలని కోరారు. పార్సిల్, కొరియర్ సర్వీస్‌ల ద్వారా హైటెక్ విధానంలో జరుగుతున్న విక్రయాలను నిలువరించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ తీసుకున్నా సరఫరా చేసినా నేరమేనని చెప్పారు. డ్రగ్స్, గంజాయి నివారణపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని తెలిపారు. నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్డీపీఎస్) చట్టం చాలా కఠినమైనదన్నారు. ఈ కేసులో ఇరుక్కుంటే ఏడాది నుంచి 20 ఏళ్ల వరకు శిక్ష పడే అవకాశముందని రవికృష్ణ అన్నారు. రూ. 2 లక్షలకు పైగా జరిమానా విధించే అవకాశముందని చెప్పారు. నిందితుల ఫొటోలు వార్డు సచివాలయాలు, పోలీస్ స్టేషన్లలో ఉంచుతామన్నారు. నిందితుల వివరాలు క్రిమినల్స్ రికార్డుల్లో ఉండిపోతాయన్నారు. ఈ కేసుల్లో ఇరుక్కుంటే విద్యార్థుల భవిష్యత్ నాశనమవుతుందని హెచ్చరించారు.

ఏపీలో గత ఐదేళ్ల కాలంలో గంజాయి వ్యాపారం పాతుకుపోయింది. దాన్ని కూకటి వేళ్లతో పెకిలించాలంటే చిన్న పని కాదు. అందుకే ప్రత్యేకంగా ఈగల్ పేరుతో ఒక విభాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనికి చీఫ్‌గా సమర్థుడైన ఆకే రవికృష్ణను నియమించారు. గతంలో గుంటూరు, కర్నూలు జిల్లాల ఎస్పీగా.. సుదీర్ఘకాలం ఇంటెలిజెన్స్ బ్యూరోలో వివిధ హోదాల్లో పనిచేసి సమర్థుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. పనిచేసిన ప్రతిచోటా రవికృష్ణ తనదైన ముద్ర వేశారు. ఈగల్ విభాగంలో మొత్తం 459 మంది సిబ్బంది ఉంటారు. అమరావతిలో రాష్ట్రస్థాయి నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తారు. దీనికి రాష్ట్రమంతటా పరిధి (జ్యూరిస్‌డిక్షన్ కల్పించారు. దీనికి ఎస్‌హెచ్‌ఓగా డీఎస్పీ స్థాయి అధికారి ఉంటారు. జిల్లాకు ఒకటి చొప్పున 26 నార్కోటిక్స్ స్టేషన్‌లు ఏర్పాటు చేస్తారు. నాలుగు రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేస్తారు. రాజధాని అమరావతిలో రెండు, గంజాయి ప్రభావం తీవ్రంగా ఉన్న పాడేరు, విశాఖపట్నంలో రెండు ఏర్పాటు చేస్తారు. కేసుల సత్వర విచారణకు రాష్ట్ర వ్యాప్తంగా ఐదు ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. గంజాయి, డ్రగ్స్‌పై సమాచారం ఇచ్చేందుకు 1972 టోల్ ఫ్రీ నెంబర్ తీసుకువచ్చారు. స్మగ్లర్లపై సైబర్ నిఘా ఏర్పాటు చేయటంతో పాటు, వారి చరిత్రతో ఎప్పటికప్పుడు డేటా బేస్ రూపొందిస్తారు.

## వుడా పార్క్‌లో వాకింగ్ ట్రాక్ పునరుద్ధరణకి కృషి చేస్తా



విశాఖపట్నం (చైతన్యరథం): వివిఎంఆర్‌డి ఎకి చెందిన వుడా పార్క్‌ను తూర్పు ఎంఎల్‌ఏ వెలగపూడి రామకృష్ణ బాబు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్‌గోపాల్ శుక్రవారం ఉద యం సందర్శించారు. అక్కడ ఉన్న వాకర్లతో ఆయన మాట్లా డారు... వారు ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసు కున్నారు. పార్క్ నిర్వహ ణపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రధానంగా వాకింగ్ ట్రాక్ నిర్మించాలని, ఓపెన్ జిమ్ పరికరాలు మరమత్తులు చేపట్టాలని వాకర్లు వారి దృష్టికి తెచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించి వాకింగ్ ట్రాక్ నిర్మాణం, పరికరాలు మరమత్తులు చేపట్టాలని ఎం.వి ప్రణవ్‌గోపాల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిత్యం అందరికీ అందుబాటులో ఉంటానని, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రణవ్ గోపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్, టీడీపీ నాయకులు పోతన్నరెడ్డి, తెడ్డురాజు, అమరేంద్ర, అవ్వనీష్, మూర్తి యాదవ్, ఓ.గురునాథ్, ముక్కాల తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల నూతన భవనాలు ప్రారంభం

- అదనపు వసతి భవనాన్ని ప్రారంభించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి



పాడేరు (చైతన్యరథం): పాచిపెంటలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల్లో రూ.1 కోటి 75 లక్షలతో నిర్మించిన అదనపు వసతి భవనాన్ని శుక్రవారం మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రారంభించారు. మేళతాళాలు, పూలవర్షంతో నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. థింసా, పిరమిడ్ వంటి సాంస్కృతిక నృత్యాలతో విద్యార్థినులు అలరించారు. విద్యార్థులతో కలసి మంత్రి సంధ్యారాణి థింసా నృత్యం చేశారు. విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచి మెరుగైన ఆహారం అందిస్తామని మంత్రి సంధ్యారాణి వెల్లడించారు. విద్యార్థులకు అందించే కాస్మోటిక్ ఛార్జీలు సైతం ఇకపై విద్యార్థుల ఖాతాల్లోనే వేయనున్నట్లు మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు. విద్యార్థులు తెలిపిన అదనపు సమస్యలను నెరవేర్చుతామని, చదువులతో పాటు ఆహారం విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చదువులతో పాటు క్రీడలపై విద్యార్థులు మక్కువ చూపించాలని క్రీడలు మానసిక ప్రశాంతతకు దోహదం చేస్తాయని అన్నారు. పాఠశాలకు కావాల్సిన ప్రహరీ, అదనపు మరుగుదొడ్లు, ఆటస్థలం త్వరలోనే అమలు చేసి నిర్మానం చేపడతామని అన్నారు.

## టీడీపీ అంటేనే ప్రజల పార్టీ : అశోక్ గజపతిరాజు




విజయనగరం (చైతన్యరథం): టీడీపీ ప్రజల పార్టీ అని, వారి కోసమే పనిచేస్తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. విజయనగరంలోని కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. సభ్యత్వ నమోదుకు శ్రేణులంతా ఉత్సాహంగా ముందుకు కదలాలన్నారు. నిబంధనలు పాటించకుండా ఎన్నో రాజకీయ పార్టీలు కేసులను ఎదుర్కొన్నాయని, కానీ టీడీపీకి ఆ పరిస్థితి ఎప్పుడూ రాలేదన్నారు. ప్యాలెస్లు కట్టడం.. ఒకరి జేబులో డబ్బు తీసి వేరొకరి చేతిలో పెట్టడం లాంటి కార్యక్రమాలు ఏనాడు చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయదన్నారు. ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, నాయకులు ఐవీపీ రాజు, కర్రోతు నర్సింగరావు, వరప్రసాద్, ఆల్తి బంగారుబాబు, బొద్దుల నర్సింగరావు, విజ్జపు ప్రసాద్, అనూరాధ బేగం పాల్గొన్నారు.

**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి**

ఇంధన వనరులను అవసరం మేరకే వాడాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు కదలాలని చెబుతుంటారు గజపతుల వారసుడు, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు. పెట్రో ఉత్పత్తుల వినియోగానికి ఆయన దూరంగా ఉంటారు. అధిక విద్యుత్తు వాడకాన్ని సైతం ప్రోత్సహించరు. అందులో భాగంగానే గతంలో కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో తన ఇంటితో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలపై సౌర విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు చేశారు. విజయనగరం నగరపాలిక అవసరాల కోసం ఏకంగా ఒక మెగావాట్ ప్లాంటును నెలకొల్పారు. పర్యావరణ హితాన్ని కోరుతూ కొన్ని రోజులుగా విద్యుత్తు వాహనాన్ని వాడుతున్నారు. గురువారం నగరంలోని బంగ్లాలో సరదాగా ఇలా తిరుగుతూ కనిపించారు.

## అరకు కాఫీ ఉత్పత్తులు కొనుగోలే లక్ష్యంగా పనిచేయాలి

- జీసీసీ కాఫీ గోడౌన్‌ను తనిఖీ చేసిన సంస్థ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

అరకు (చైతన్యరథం): అల్లూరి జిల్లా కేంద్రంలో పాడేరులో ఉన్న జీసీసీ గోడౌన్‌ను రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తనిఖీ చేశారు. జీసీసీ సిబ్బందితో సమావేశమై సమస్యలను సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీసీసీ చైర్మన్ మాట్లాడుతూ... జీసీసీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాఫీ కొనుగోలుపై దృష్టి సారించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జీసీసీని ప్రక్షాళన చేస్తామని, అరకులో ప్రత్యేకంగా లభించే కాఫీ ఉత్పత్తుల కొనుగోలు చేసే ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తామని, అల్లూరి జిల్లా కాఫీ అత్యంత పేరు గాంచిందన్నారు. కాఫీ కొనుగోలు చేయడంలో డీఎం మేనేజర్లు కీలక పాత్ర పోషించాలని ఎవరైనా విధులకు గైరహాజరు అయితే వారిపై చర్యలు తప్పవని 1500 నుండి 2000 మెట్రిక్ టన్నుల కాఫీ ఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు పంపిణీ చేసేలా పనిచేయాలన్నారు. జీసీసీపై రైతులకు నమ్మకాన్ని కలిగించాలని ఆ దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలన్నారు. చైర్మన్ వెంట జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, జీసీసీ మేనేజర్ వెంకటేష్, టీడీపీ నాయకులు కుడి రామానాయుడు, టీడీపీ డివిజన్ నాయకులు సర్పంచ్ పండురంగస్వామి, ద్రౌపతి, కళ, లైకోన్, మురళి, జగదీష్, రాజేంద్ర, జీసీసీ సిబ్బంది పాల్గొన్నారు.



## అర్హులందరికీ పక్కా గృహాలు : మామిడి గోవిందరావు



అర్హు లందరికీ పక్కా గృహాలు మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు. పాతపట్నంలోని క్యాంపు కార్యాలయంలో ఏపీ గృహనిర్మాణసంస్థ సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గృహనిర్మాణానికి రూ.2.50 లక్షలు మంజూరుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టెక్కలి హౌసింగ్ ఈఈ వెంపడాపు నరసింగరావు, ఏఈలు సీతారాం, మాధవరావు, మోహనరావు రమేష్, కె.గణేష్ పాల్గొన్నారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని శ్రీచాత్తాదశ్రీవైష్ణవ సంఘం పాతపట్నంశాఖ అధ్యక్షుడు వి.మురళి,నాయకులు డి.నారాయణస్వామి, బి.వామ నమురళికోరారు ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు వినతిపత్రం అందజేశారు.

## వైసీపీ నేత ధర్మాన కృష్ణదాస్ పీఏ గోండు మురళి అరెస్టు



శ్రీకాకుళం (చైతన్యరథం): మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ పీఏ గోండు మురళి ఇంట్లో ఏసీబీ అధికారులు గురువారం ఉదయం నుంచి జరిపిన సోదాలు అర్ధరాత్రి వరకూ కొనసాగాయి. సుమారు రూ. 60 కోట్ల మేర అక్రమ ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. దీంతో అధికారులు మురళిని అరెస్ట్ చేసి.. అర్ధరాత్రి విశాఖపట్నం తరలించి... ఏసీబీ న్యాయస్థానంలో హాజరుపరిచారు. కాగా వైసీపీ నేత.. ధర్మాన కృష్ణదాస్ మాజీ పీఏ గొండు మురళీ అవినీతి బాగోతం బట్టబయలైంది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే అభియోగాలపై ఇటీవల ఏసీబీ అధికారులకు ఫిర్యాదు అందింది. ఏసీబీ డైరెక్టర్ ఆఫ్ జనరల్ అతుల్‌సింగ్ ఆదేశాల మేరకు ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. గురువారం జిల్లాతోపాటు విశాఖలోనూ ఏకకాలంలో ఆరు చోట్ల తనిఖీలు నిర్వహించారు. శ్రీకాకుళంలో ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తన బృందంతో మురళీ నివాసంతోపాటు విధులు నిర్వహించిన చోట, బంధువుల ఇళ్లల్లో సోదాలు చేపట్టారు.

## చంద్రబాబు పాలన ప్రజలకు బంగారు బాట

- రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోండ్రు మురళీ

రాజాం (చైతన్యరథం): మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ శు క్రవారం రాజాం బస్టాండ్ లో 'రాజాం - బలిజిపేట' నూతన పల్లె వెలుగు బస్ ను ప్రారంభించి ఎమ్మెల్యే స్వయంగా బస్ ను నడిపారు.నూతన పల్లెవెలుగు బస్ ప్రారంభించడం పట్ల ప్రయాణీకులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.అనంతరం 80 లక్షల రూపాయలతో మంజూరు అయిన కొఠారిపురం రోడ్డుకు బొద్దాం వద్ద రోడ్డుకు నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.అలాగే రాజాం మండలం గారా చీపురుపల్లి వద్ద నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న డంపింగ్ యార్డును పరిశీలించి కోకో నట్ మిషన్.ప్లాస్టిక్ బాయిలింగ్ మెషిన్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమం అనంతరం కోండ్రు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే రాజాం నియోజకవర్గం లో 60 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానున్నారు.121 పంచాయితీల్లో కాలువలు.సిమెంట్ రోడ్లు పనులు శరవేగంతో జరుగుతున్నాయని అన్నారు.నాలుగు కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో గుంతల రోడ్లు పూడ్చే కార్యక్రమం ప్రారంభించామన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో మెయిన్ రోడ్డు పనులు కనీసం అభివృద్ధి చెయ్యలేక పోయారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆరు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి మెయిన్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా చేస్తూ మరో ఆరుకోట్ల రూపాయలు త్వరలో సీఎం చంద్రబాబు మంజూరు చేస్తారన్నారు.రాజాం మున్సిపాలిటీకి సంభందించి నాలుగు కోట్ల రూపాయల తో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అలాగే ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన జీవనాన్ని కల్పించేందుకు స్వచ్ఛభారత్ మిషన్ ను ప్రారంభించిందన్నారు.నాలుగు లక్షల విలువచేసే కోకో నట్ మెషిన్ .3.5 లక్షల రూపాయలతో ప్లాస్టిక్ ను నిలువరించే మెషిన్ ను.అలాగే పాడయిన కూరగాయలతో ఎరువులు తయారు చేసే మెషిన్ ను ఏర్పాటు చేసి రైతులకు ఉపయోగ పడే విధంగా చేస్తున్నామన్నారు.ఇప్పటికే 1450 టన్నుల చెత్తను స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 10 లక్షల రూపాయలు కేటాయించి జల్లెడ కార్యక్రమాలు చేపట్టి మెషనరీస్ తెచ్చామన్నారు.సీఎం చంద్రబాబు విజయనగరం నుండి పాలకొండ పీపీ ప్రాజెక్టులో భాగంగా నాలుగు లైన్ల రోడ్లు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసేన.బిజెపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ఎపిలో 88 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఆమోదం



**•ఎన్టీఆర్ జిల్లాకు రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు**

**•ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశ్నకు కేంద్రం బదులు**

ఢిల్లీ /విజయవాడ (చైతన్యరథం) : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ తాజా నివేదిక ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో మొత్తం 88 కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పి.హెచ్.సి)లు ఏర్పాటు చేయనుండగా, ఎన్టీఆర్ జిల్లాలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఆమోదం లభించినట్లు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ సహాయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల గురించి అడిగిన పలు ప్రశ్నలకు శుక్రవారం కేంద్ర సహాయ మంత్రి బదులిచ్చారు. ఎన్టీఆర్ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 72 మంది స్టాఫ్ నర్సులకి ఆమోదం లభించగా ప్రస్తుతం అందుబాటులో 68 మంది స్టాఫ్ నర్సులను నియమించినట్లు తెలిపారు. డాక్టర్ల విషయానికి వస్తే 45 మంది డాక్టర్స్‌కి ఆమోదం లభిస్తే ప్రస్తుతం అందుబాటులో 42 మంది డాక్టర్ల నియామకం జరిగిందన్నారు. జిల్లాలోని ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిపుణులైన వైద్యుల నియామకం జరగలేదని పేర్కొన్నారు.

ఎన్టీఆర్ జిల్లాలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 97 మంది స్టాఫ్ నర్సులకి ఆమోదం లభించగా ప్రస్తుతం అందుబాటులో 86 మంది స్టాఫ్ నర్సులను నియమించినట్లు తెలిపారు. డాక్టర్ల విషయానికి వస్తే 49 మంది డాక్టర్స్‌కి ఆమోదం లభిస్తే ప్రస్తుతం అందుబాటులో 48 మంది డాక్టర్లు నియామకం జరిగినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఈ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిపుణులైన వైద్యుల నియామకం జరగలేదన్నారు.

# ప్రజల నుంచి వినతులు స్వీకరించిన దేగల ప్రభాకర్



మంగళగిరి (చైతన్యరథం): వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులు అందించేందుకు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయానికి బాధితులు బారులు తీరారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఏపీఐడీసీ చైర్మన్ దేగల ప్రభకర్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలు సమస్యలను దేగల ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. బాధితుల నుంచి అర్జీలు స్వీకరించి విచారించిన ప్రభాకర్ సమస్యలు పరిష్కరమై విధంగా చర్యలు చేపట్టేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. వైసీపీ దౌర్జన్యాలు, భూకబ్జాలు, రెవెన్యూ సమస్యలు, ఉద్యోగం, ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ తదితర సమస్యలపై అర్జీలు అధికంగా వచ్చాయని, బాధితుల బాధలను శ్రద్ధగా ఆలకించి తగు న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. తక్షణమే పలు సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కారించారు. పలు అర్జీలను సంబంధిత ప్రభుత్వ శాఖలకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వివిధ రకాల సమస్యలతో వచ్చిన బాధితులతో పార్టీ కార్యాలయం కిక్కిరిసిపోయింది.

# మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**• ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



నందిగామ (చైతన్యరథం): ఏపీని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన సంస్కరణలు, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు చేపడుతున్నారని ప్రభుత్వ విప్ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. శుక్రవారం మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సారథ్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... అవని నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు దూసుకెళ్తున్నారన్నారు. మహిళలు వారి స్వశక్తితో నిలదొక్కుకొని ఆర్థిక ప్రగతి సాధించిన నాడే నిజమైన మహిళా సాధికారత అని అన్నారు. కూటమి ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి పెద్దపేట వేస్తున్నట్లు చంద్రబాబు అపార అనుభవం, ముందుచూపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఓ వరమన్నారు. హైదరాబాదును ఒక మహానగరంగా తీర్చిదిద్ది ప్రపంచం ఏపీ వైపు చూసేలా అభివృద్ధికి బాటలు వేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడు సామాజిక ప్రగతి సాధ్యమౌతుందని, స్కిల్ సెన్సస్ నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉండాలన్నారు. యువతకు ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు ప్రైవేట్‌లోనూ ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని సౌమ్య వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు, మహిళా పాలిటెక్నిక్ కళాశాల యాజమాన్యం, స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో రూ.1.85 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



జగ్గయ్యపేట (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి జగ్గయ్యపేట నియోజకవర్గానికి ఇప్పటివరకు 215 మందికి సుమారు రూ.1కోటి 85 లక్షల రూపాయలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సిఫారసుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందజేశారు. శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసం వద్ద స్థానిక నాయకులతో కలిసి తాతయ్య, చిన్నబాబు ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ... ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రిలో చూపించిన వారికి ఆర్థిక స్తోమత లేక అప్పు చేసి చూయించుకుని తర్వాత ఆ అప్పు ఎలా కట్టాలి అనే బాధలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిది ఒక వరంగా మారిందని శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వ్యాఖ్యానించారు. సిఫారసు లేఖలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలోనే జగ్గయ్యపేట నియోజకవర్గానికి ఎక్కువ శాతం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్ర రైతుల నీటి హక్కులు కాపాడాలి



విజయవాడ (చైతన్యరథం): కృష్ణానది యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయాన్ని విజయవాడలో ఏర్పాటు చేయించటం సమంజసమని, కే.ఆర్.ఎం.బి చైర్మన్ అతుల్ జైన్‌కు సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు విజ్ఞప్తి చేశారు. కృష్ణా నది యాజమాన్య బోర్డు 19వ బోర్డు సమావేశం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర అధికారులతో డిశంబర్ 3వ తేదీన హైదరాబాద్ జరగనున్న నేపథ్యంలో గత విధ్వంసక వైసీపీ ప్రభుత్వంలో అనాలోచితంగా కృష్ణా బేసిన్ దాటి విశాఖపట్నంలో కృష్ణానది యాజమాన్య బోర్డు (కే.ఆర్.ఎం.బి) ఏర్పాటు చేయాలని నిర్ణయాన్ని పునః సమీక్షించాలని కోరారు.

కృష్ణా బేసిన్ అమరావతి రాజధాని అంతరభాగమైన విజయవాడ పట్టణంలోనే ఏర్పాటు చేయాలని ఇటీవల రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు రాష్ట్ర జలవనరులశాఖ అపెక్స్ కమిటీ మాజీసభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు నేతృత్వంలో సాగునీటి సంఘాల రాష్ట్ర సారధులు కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ, కృష్ణా తూర్పుడెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ తదితరులు కలిసి పూర్తి వివరాలతో వినతిపత్రం అందజేశారు.

# మైలవరంలో ముమ్మరంగా పార్టీ సభ్యత్వ నమోదు

**•ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ పిలుపు మేరకు చురుగ్గా సభ్యత్వాలు**



మైలరం (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా శరవేగంగా జరుగుతున్న విషయం తెలిసిందే. మైలవరం నియోజకవర్గంలో కూడా తెలుగుదేశంపార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోంది. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపు మేరకు తెలుగు దేశంపార్టీ కుటుంబ సభ్యులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో శుక్రవారం జరిగిన టీడీపీ సభ్యత్వ నమోదు ప్రత్యేక శిబిరంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, న్రా వాసు, నూతులపాటి నారద, బొర్రా తిరుపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024, అక్టోబర్ 26 నుంచి ప్రారంభమైందని, మన తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలలో రికార్డు సృష్టించేలా పనిచేద్దామని పిలుపునిచ్చారు. టీడీపీ సభ్యత్వం నమోదులో రూ.లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం ఇస్తున్నారని, రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి, గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ.5 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అంది స్తున్నారని పేర్కొన్నారు.

# ఆటో కార్మికులకు అండగా ఉంటా : బొండా ఉమా

విజయవాడ (చైతన్యరథం): ఆటో కార్మిక సోదరులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా స్థానిక శాసనసభ్యుడిగా తాను అండగా ఉంటానని బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు ఆధ్వర్యంలో మదర్ ఇండియా ఆటోస్టాండ్ ప్రారంభోత్సవంలో ప్రభుత్వవిప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ఆటో కార్మికులు అందరికీ అందే విధంగా కృషి చేస్తానని కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా తాను ముందే ఉంటానని స్టాండ్ సభ్యులందరికీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఆకుల సూర్య ప్రకాష్, 64వ డివిజన్ అధ్యక్షులు అశోక్, డివిజన్ ఇన్‌ఛార్జ్ శివ, డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి కలగాలని భాగ్యలక్ష్మి, స్టాండ్ అధ్యక్షులు రంగారావు, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, కాజా, వెంకట్, గంగా, గోపి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన విద్యను అందించాలి

- హాస్టల్ విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలి
- ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి
- నాసిరకం భోజనం అందిస్తే చర్యలు తప్పవు
- దేవగుడిపల్లె కేజీబీవీ పాఠశాల ఆకస్మిక తనిఖీ
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, చైతన్యరథం : ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం చిన్నమండెం మండలం, దేవగుడిపల్లె కేజీబీవీ పాఠశాలను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ.. వసతి గృహాలలో ఉండే విద్యార్థులను ఉపాధ్యాయులు, వార్డెన్లు తమ కన్నబిడ్డల చూసుకోవాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి తమ సమస్యలను స్వయంగా ఉన్నతాధికారులకు తెలియజేసేందుకు ప్రతి పాఠశాలలో కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మంత్రి పాఠశాల పరిసర ప్రాంతాలను వంటగదులు, మరుగుదొడ్లు, పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులకు నాసిరకం భోజనం అందిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వంట గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వంట ఏజెన్సీలకు సూచించారు. రాత్రి సమయాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాఠశాల ప్రాంగణంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు ఎలా విద్యనందిస్తున్నారు అని ప్రతి విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి విద్యార్థులకు తెలిపారు. ఇక నుంచి పాఠశాలలను తరచూ తనిఖీ చేస్తానన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పక పాటించాలన్నారు.

**పాఠశాలలో నూతన బోరును ప్రారంభించిన మంత్రి**

విద్యార్థులకు నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు కేజీబీవీ పాఠశాలలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి మంత్రివర్యులు నూతన బోరును ప్రారంభించారు. త్వరలోనే ఈ బోరుకు మోటార్ బిగించి విద్యార్థులకు ఎటువంటి నీటి సమస్య లేకుండా పరిష్కరించడం జరుగుతుందన్నారు.



# మంత్రి నివాసంలోనే ప్రజాదర్బార్

- వినతి పత్రాలతో పోటెత్తిన ప్రజలు
- జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన అర్జీదారులు

చిన్నమండెం, (చైతన్యరథం) : నవంబర్ 29: రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసాన్ని ప్రజాదర్బార్‌గా మార్చేశారు. ఇందులోభాగంగా శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో నీటి సమస్య అధికంగా ఉందన్నారు. సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో ప్రజల సమస్యలు పరిష్కారం కాక ఎన్నో కష్టాలు, ఎదుర్కొనే వారన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కామవుతున్నాయన్నారు. ప్రజా దర్బార్ బాధితులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఉదయం 6 గంటలకే ప్రజలు అర్జీలు చేత పట్టుకొని మంత్రి నివాసంలో బారులు తీరారు. ఈ సందర్భంగా ప్రజా దర్బార్ ద్వారా వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని మంత్రివర్యులు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# మీ కన్నా మృగాలే మేలు

- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి విమర్శ



వెంకటాచలం (చైతన్యరథం) : రైతుల విషయంలో రాజకీయాలు చేస్తే దేవుడు కూడా క్షమించడని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలం మండలం చెముడుగుంట వద్ద పూడికతీసిన సాగునీటి కాలువల పరిశీలన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వైసీపీ హయాంలో పనులను ప్యాకేజీలుగా మార్చి అమాంతం మింగేశారన్నారు.

ఇప్పుడు రైతుల పర్యవేక్షణలో పారదర్శకంగా పనులు జరుగుతుంటే అడ్డగోలు మాటలతో అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. ఐదేళ్ల తర్వాత కాలువలు బాగుపడుతుంటే అంత బాధ ఎందుకో అర్థం కావడం లేదన్నారు. అప్పట్లో లస్కర్లకు జీతాలు ఇప్పించలేని వాళ్లు ఇప్పుడు పారదర్శకంగా జరుగుతున్న పనులపై పిటీషన్లు పెట్టుకుంటూ కాలక్షేపం చేస్తున్నారన్నారు. కాలువలకు ఐదేళ్ల తర్వాత మళ్లీ పూర్వ వైభవం వచ్చిందని అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తుంటే విపక్షాల వాళ్లు మోకాలడ్డే దశ్చర్యలకు పాల్పడుతున్నారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా సాగునీటి కాలువల్లో పూడికతీతకు సుమారు 6 కోట రూపాయలకు పైగా నిధులతో 86 పనులు మంజూరు చేయించానన్నారు. ఒక్కో పని రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉంటుంది. ప్రతి పనిని కూడా పెద్ద కాంట్రాక్టర్లు కాకుండా ఏ ఊరికి ఆ ఊరి రైతులు సొంతంగా పర్యవేక్షించి కాలువలను బాగుచేసుకున్నారన్నారు. సోషల్ మీడియాలో నిత్యం చిలకపలుకులు పలికే పెద్దమనిషి హయాంలో ఎన్నికలకు 4 నెలల ముందు రూ.30 కోట్ల విలువైన పనులను ఆరు ప్యాకేజీలుగా చూపించారన్నారు. ఆ ప్యాకేజీల్లోని పనులను చేయకుండానే బిల్లులు చేసేసుకున్నారన్నారు.

ఇప్పుడు రైతులు పారదర్శకంగా పనులు చేసుకుంటుంటే అక్కసుతో సిగ్గు, శరం లేకుండా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. నిత్యం విమర్శలు చేసే పెద్దమనిషి రాత్రి అన్నం తిని పడుకున్నాక అయినా గుండెలపై చేతులు వేసుకుని ఏం చేస్తున్నామని ఆలోచించుకోరా? అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో తాము దోపిడీకి పాల్పడ్డామని, ఇప్పుడు టీడీపీ హయాంలో పక్కాగా రైతులే పనులు చేసుకుంటున్నారే...అప్పట్లో తాము చేసింది చాలా పెద్ద పొరపాటని కొంచెమైనా సిగ్గు పడరా అని నిలదీశారు. మృగాలకన్నా దారుణంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు.

అప్పుడేమో అడ్డంగా దోపిడీకి పాల్పడి రైతుల నోళ్లలో మట్టి కొట్టారన్నారు. ఇప్పుడు రైతులు చేసుకుంటున్న పనులపై రోజూ పిటీషన్లు పెట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. పూడిక తీయని కాలువలకు నీళ్లు వదిలి గత ఏడాది రెండో పంట సమయంలో 30 టీఎంసీల నీటిని బురదలో కలిపేశారన్నారు. సాగునీటి పారుదలలో కీలకమైన లస్కర్లకు జీతాలు కూడా ఇప్పించలేకపోయినోళ్లు ఇప్పుడు ఏదేదో మాట్లాడుతున్నారన్నారు. మొదటి పంటలో మూడు లక్షల ఎకరాల్లో పంట లేకుండా చేశారన్నారు. కొంచెమైనా మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారు.

అడ్డగోలుగా మాట్లాడుతున్న వైసీపీ నాయకులు ఊళ్లలోకి రైతుల మధ్యలోకి వెళ్లాలని సవాలు విసిరారు. ఎవరి హయాంలో కాలువలు బాగుపడ్డాయో తెలుసుకోవాలన్నారు. అన్నం పెట్టే రైతుల విషయంలో దుర్మార్గంగా వ్యవహరిస్తే ప్రజలే కాదు దేవుడు కూడా క్షమించరని గుర్తుంచుకోవాలని హితవు పలికారు.



# ప్రధానమంత్రి విశ్వకర్మ కేంద్రం ప్రారంభం

- పాల్గొన్న ఎమ్మెల్సీ, ఆర్టీసీ వైస్ చైర్మన్

కుప్పం, చైతన్యరథం : ప్రధానమంత్రి విశ్వకర్మ నైపుణ్య కేంద్రాన్ని శాసనమండలి విప్, ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం ప్రారంభించారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక కెనరా బ్యాంక్ సమీపంలో ప్రధానమంత్రి విశ్వకర్మ నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా నైపుణ్యంతో పాటు వ్యాపార అభివృద్ధి కోసం, చేతివృత్తుల వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా రూ.3 లక్షల వరకు ఎలాంటి హామీ లేకుండా రుణాన్ని అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పాలక మండలి సభ్యుడు వైద్యం శాంతారామ్, డాక్టర్ వెంకటేష్, కౌన్సిలర్ సోమశేఖర్, సత్యేంద్ర శేఖర్ పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య, మౌలిక వసతుల కల్పనే ఎన్డీయే లక్ష్యం

- గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల
- హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

గిద్దలూరు, (చైతన్యరథం) : విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలికవసతుల కల్పనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్మమని, గిద్దలూరు శాసనసభ్యుడు ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. గిద్దలూరు పట్టణం, పీఆర్ కాలనీలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో ఏర్పాటు చేసిన దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు బాల్యం నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న కలలను నిజం చేసుకోవడానికి క్రమశిక్షణతో కూడిన జీవన విధానం ఉన్నత లక్ష్యాలను సాధించడానికి ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు వసతి గృహంలో ఉన్న ప్రతి విద్యార్థిని తమ పిల్లలుగా భావించాలన్నారు. నాణ్యమైన ఆహారం, విద్యను అందించి వారిని తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి నాయక్, గిద్దలూరు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పట్టణ టీడీపీ కౌన్సిలర్లు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి

- వ్యవసాయ శాఖ అధికారులతో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి భేటీ

కందుకూరు, చైతన్యరథం: రైతులకు అవసరమైన అన్ని రకాల రసాయనిక ఎరువులను అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలోని 5 మండలాల వ్యవసాయ అధికారులతో ఎరువులు, పొలంబడి పిలుస్తుంది తదితర విషయాలపై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాపారస్తులు ఎరువులను ఎమ్మార్పీ ధరకు మాత్రమే విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధిక ధరలకు విక్రయించకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆర్.బి.కె కేంద్రాల్లో రైతులకు సరిపడా ఎరువులు నిల్వ ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ అనసూయ, మండల వ్యవసాయ శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలుగా మహిళలు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పష్టీకరణ
- సొంత ఊరిలనే ఆదాయం ఆర్జించేలా యువతకు ప్రోత్సాహం
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఐటీఐ తరగతులు ప్రారంభం
- మోడల్ పంచాయతీగా రాంపురం అభివృద్ధి



పెనుకొండ : సొంతూరులో ఉండి యువత ఆదాయం ఆర్జించేలా ఎంఎస్ఎంఈలు, బీసీ కార్పొరేషన్ల ద్వారా యూనిట్లు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా రూ.72 కోట్లతో ఓహెచ్ఆర్ తాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది నుంచి నియోజకవర్గంలో ఐటీఐ తరగతులు ప్రారంభించనున్నామని వెల్లడించారు. పెనుకొండ మండలం రాంపురం పంచాయతీ కొండపల్లి గ్రామంలో రూ.30లక్షలతో నిర్మించ తలపెట్టిన ఓహెచ్ఆర్ తాగునీటి ట్యాంకుకు శుక్రవారం నిర్వహించిన భూమి పూజలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. రాంపురంలో ఓఆర్ హెచ్ తాగునీటి ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, కొండపల్లి గ్రామంలో తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.72 కోట్లతో 147 ఓఆర్ హెచ్ తాగునీటి ట్యాంకులు నిర్మించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇందుకోసం ప్రతిపాదనలు రూపొందించి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కియా పరిశ్రమకు నైపుణ్యం కలిగిన ఉద్యోగులు అవసరం ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ఆయా ట్రేడ్ ల్లో నైపుణ్యం కలిగేలా ఐటీఐ నెలకొల్పనున్నట్లు మంత్రి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఐటీఐ తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఐటీఐలో విద్యాభ్యాసం తరవాత నియోజక వర్గానికి చెందిన యువత కియాలో సులభంగా ఉద్యోగాలు పొందవచ్చునని మంత్రి సవిత వెల్లడించారు.

### మోడల్ పంచాయతీగా రాంపురం

గడిచిన ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ ఇచ్చిన రాంపురం పంచాయతీ వాసులకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే పంచాయతీని దత్తత తీసుకున్నామని, దీనిలో భాగంగా పలు అభివృద్ధి పనులు ప్రాధాన్యతాపరంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే నియోజకవర్గంతో పాటు పంచాయతీలోనూ సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టామన్నారు. రాంపురం పంచాయతీని మోడల్ పంచాయతీగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. అండగా నిలిచిన రాంపురం వాసులతో పాటు మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తనకు మంత్రి పదవి ఇచ్చిన ప్రోత్సహించిన సీఎం చంద్రబాబునాయుడు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు.

### పారిశ్రామికవేత్తలుగా మహిళలు

అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబునాయుడు మహిళా పక్షపాతులని మంత్రి సవిత తెలిపారు. తమ పాలనలో మహిళల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. గడిచిన ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు అయిదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. దీనిలో భాగంగా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమానికి కూడా సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఇందుకోసం ఎంఎస్ఎంఈలు, బీసీ కార్పొరేషన్ల ద్వారా మహిళలతో యూనిట్ల ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల మంది మహిళలకు టైలరింగ్ శిక్షణ అందజేసి, కుట్టుమిషన్ అందజేయనున్నామన్నారు. యువత కూడా ఎక్కడికో వెళ్లి ఉద్యోగాలు చేసే బదులు, సొంతూర్లోనే ఉండి...ఆదాయం ఆర్జించేలా స్వయం ఉపాధి పథకాలు అమలు చేయనున్నామన్నారు.

### నేడు పెన్షన్ల పంపిణీ

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. అమరావతి రాజధాని, పోలవరం పనులు ప్రారంభం కానున్నాయన్నారు. ఇప్పటికే గ్రామాల్లో పల్లె పండగ పేరుతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టామన్నారు. పొలం పిలుస్తోంది పేరుతో రైతన్నలకు అండగా నిలిచామన్నారు. దీపం 2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఇస్తున్నామన్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలతో పాటు సామాజిక పెన్షన్లు కూడా అందిస్తున్నామన్నారు. ఒకటో తేదీ ఆదివారం పడితే...ముందేరోజే సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. వచ్చే నెల ఒకటో తేదీ ఆదివారం పడుతుండడంతో, నేడు (శనివారం) పెన్షన్లు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేశామన్నారు. ఏదైనా పని ఒత్తిడి వల్లగాని, సుదూరంలో ఉండడంవల్ల గాని పెన్షన్లు తీసుకోలేని వారు అధైర్యపడొద్దని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. ఒకేసారి రెండు మూడు పెన్షన్లు తీసుకునేలా సీఎం చంద్రబాబునాయుడు ఉత్తర్వులు జారీ చేశారన్నారు.

### పంచాయతీలకు నిధుల వరద

జగన్ రెడ్డి పాలనలో పంచాయతీలు దివాళా తీశాయని మంత్రి సవిత ఆవేదన వ్యక్తం చేశారు. పోయిన బల్బు కూడా మార్చుకోలేని దుస్థితిలో సర్పంచులు ఉండేవారన్నారు. చివరికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను కూడా జగన్ పక్కదారి పట్టించారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తరవాత పంచాయతీలకు నిధులు వరదలా వచ్చి పడుతున్నాయన్నారు. గడిచిన 5 నెలలలో కాలంలోనే వేల కోట్ల రూపాయలను పంచాయతీలకు అందజేశారన్నారు. రాబోయే కాలంలోనూ ఇదే రీతిలో పంచాయతీలకు నిధులు అందజేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి సవిత

పెనుకొండ (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పెనుకొండ నియోజకవర్గానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆరుగురికి మంజూరు అయిన 6,87,744 లక్షల రూపాయల చెక్కులను మంత్రి సవిత అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కియా ప్రతినిధుల ఆహ్వానం మేరకు కియా ప్లాంట్‌ను సందర్శించిన హిందూపురం పార్లమెంటు సభ్యుడు బికె పార్థసారథి

## వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు

- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శ

అనంతపురం (చైతన్యరథం): ముద్దలాపురం వద్ద 16ఎం.ఎల్.డి కెపాసిటీ వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి ట్రైల్ రన్‌ను దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటల్డాతూ గతంలో 61 ఎం.ఎల్.డి కెపాసిటీ మాత్రమే ఉండేదన్నారు. 2017లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అదనంగా 16 ఎం.ఎల్.డి ప్లాంట్ మంజూరు చేశాని తెలిపారు.

కూటమి వచ్చిన ఐదు నెలల్లోనే ప్లాంట్ పూర్తి చేశామని తెలిపారు. దీని ద్వారా నగరంతో పాటు నారాయణపురం పంచాయతీ దాహార్తి తీరుస్తామన్నారు. మోటార్ల మరమ్మతులు చేసి.. తాగునీటి అంతరాయం లేకుండా చేస్తాని తెలిపారు. అర్బన్ ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు రానివ్వమని తుసీరావు అన్నారు.





## రేషన్ డీలర్ల సమస్యపై తహాశీల్దార్‌తో చర్చించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర (చైతన్యరథం): అగళి మండలంలోని తహాశీల్దార్ కార్యాలయంలో స్టోర్ డీలర్ల సమస్య, డీలర్లకు పంపిణీ చేసే బియ్యం తక్కువ రావడంతో తహాశీల్దార్‌తో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడాచు. అలాగే కసాపురం రామనపల్లిలో నూతనంగా వేసిన సీసీ రోడ్ల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమార్‌స్వామి, సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ శ్రీనివాస్, మధు, డి తిప్పేస్వామి, రమేష్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత గండి క్షేత్రంగా తీర్చిదిద్దుతాం

### ఆలయ సహాయ కమిషనర్ జె.వెంకటసుబ్బయ్య

వేంపల్లె (చైతన్యరథం): పాపాగ్ని నది పరిరక్షణ, పర్యావరణాన్ని కాపాడుకొనుటకు ప్లాస్టిక్ రహిత గండి క్షేత్రంగా తీర్చిదిద్దుతామని గండి ఆలయ సహాయ కమిషనర్ జె. వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం గండిక్షేత్రంలోని పలు దుకాణాలకు నోటీసులు జారీ చేశారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లు వాడరాదన్నారు. టెంకాయలు అమ్మే దుకాణాలు , పూలు అమ్మే దుకాణాలు, తినుబండారాలు అమ్మే దుకాణాలు, ఆట వస్తువులు అమ్మే దుకాణాలకు ఆయన నోటీసులు జారీ చేశారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్లాస్టిక్ కవర్లు కాకుండా , క్లాత్ కవర్లు , బయోడిగ్రేడబుల్ కవర్లు మాత్రమే వాడవలెనని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించినచో మొదటిసారి 2000 రూపాయలు , రెండవ సారి 5000 రూపాయలు జరిమానా విధిస్తామని అన్నారు. మూడవసారి నిబంధనలు ఉల్లంఘించినచో సదరు దుకాణాన్ని సీజ్ చేసి దేవస్థానం వారు స్వాధీనం చేసుకుంటారని తెలిపారు. ఈ విషయమై ప్రత్యేకంగా నలుగురు అధికారులను నియమించి పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్లాస్టిక్ రహిత గండిక్షేత్రం గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పర్యవేక్షిస్తామని ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు.

